Public Relations, Hyd. A.P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 — సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. — Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 314 ** హైదరాబాద్, బుధవారం, 1-12-1965 ** 6 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగాపీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

గౌలిగూడ కమర్‌లో రోడ్ పక్కన మెసర్స్: పాటిల్ & కంపెనీ ఎదుట సుమారు 275 చ. గజముల స్థలంలో 3 పక్కా రెండంతస్తుల మళ్లీలు నెం. 15-9-259 నుండి 261 (పెనుకవైపు) టిన్ షెడ్‌లో ప్రస్తుతం: సయీదియా జనరల్ స్టోర్స్ మరియు ఇతర కిరాయదార్లువుండి నెలకు రు. 188/- కిరాయ వచ్చునట్టి వాటిని తుది వేలంలో అమ్మబడును. పై అంతస్తులో కొన్ని భాగములు రిజిస్ట్రేషన్ సమయంలో స్వాధీనపరుచునట్టి వాటిని 5-12-65 ఆదివారం ఉ॥ 10-0 గం. వేలం వేయబడును.

కమర్ అండ్ కంపెనీ

B.A.P. ఆక్షనీర్స్, హరిబౌలి, 28-2-540, హైదరాబాద్

పొరుగు రాష్ట్రాలకు బియ్యం రవాణా ఈ యేడు ఉండదు

మూడు అప్రోప్రియేషన్ బిల్లులకు అసెంబ్లీ ఆమోదం

రాష్ట్రం మొత్తంలో నూతన సమన్వయ పాఠ్య ప్రణాళిక అమలు జరిగిందని విద్యా మంత్రి వెల్లడి

హైదరాబాద్, నవం 30

ఆంధ్ర శాసన సభలో నేడు ఆర్థిక మంత్రి డా॥ యమ్. చెన్నారెడ్డి మూడు ప్రత్యేక బిల్లులను ప్రవేశ పెట్టిన తర్వాత సభ వాటిని ఆమోదించినది. 1966 సంవత్సరానికి గాను వరుసగా ఉద్దేశించిన 3,4,5 సంఖ్యగల ఈ అప్రోప్రియేషన్ బిల్లులపై చర్చ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు వివిధ సూచనలు చేశారు.

స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ గౌతులచ్చన్న చర్చలో పాల్గొంటూ రాష్ట్రంలో మద్య నిషేధాన్ని రద్దు చేసిన పక్షంలో ప్రభుత్వం అదనపు భూమి శిస్తు అంచనాలు వేసి, ప్రత్యేక చట్టాన్ని అమలుపరచవలసిన అవసరముండదని అన్నారు. మద్య నిషేధం రద్దు వల్ల వచ్చే ఆదాయం సహాయపడగలదని, ప్రస్తుతం హైకోర్టు తీర్పునను పరించి లాటిమిషన్ అభిప్రాయం దృష్ట్యా ప్రభుత్వం ఎలాంటి భూమి శిస్తు పైనా వసూలు చేయకూడదని [illegible]

ఈ చర్చలో శ్రీయుతులు పూల సుబ్బయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య, వి. విశ్వేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

ప్రతిపక్ష సభ్యుల విమర్శలకు, సూచనలకు ఆర్థిక మంత్రి సమాధానమిస్తూ వాల్గొ ప్రణాళిక స్వరూపం ఇంకా నిర్ణయించబడలేదు కాబట్టి మళధార ప్రాజెక్టు నిర్మాణం గురించి కాను ఖచ్చితంగా చెప్పలేనని అన్నారు. ప్రస్తుత ఆర్థికాయిక పరిస్థితి దృష్ట్యా కొన్ని ప్రభుత్వ శాఖల వద్దులలో కొంత తగ్గించవలసిన అవసరముంటుంది. హైకోర్టు తీర్పు తర్వాత కూడా ప్రభుత్వం తీర్పును ఉల్లంఘించి అదనపు భూమి శిస్తును వసూలు చేస్తుందని, అసెస్‌మెంట్ చట్టం కూడా చెల్లనేదని వస్తున్న విమర్శలు అంత సమంజసమైనవి కావు. ప్రభుత్వం సుప్రీం కోర్టుకు అపీలు చేసుకోడానికి మాత్రమే ప్రయత్నం చేస్తున్నదని ఆయన వివరించారు.

మలేరియా నిరోధక కార్యక్రమం ఉద్యోగులు

ఆరోగ్య శాఖలో కొందరు ఉద్యోగుల తొలిగింపుపై నేడు శాసనసభలో శ్రీ జి. సంజీవరెడ్డి, శ్రీ రామస్వామి రెడ్డి శాల్ అటెన్షన్ తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ప్రజారోగ్య-వైద్య శాఖామంత్రి తరపున రెవెన్యూమంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి సమాధానమిస్తూ జాతీయ మలేరియా నిరోధక కార్యక్రమంలో మార్పు తీసుకరావడం వల్ల అదనంగా మిగిలిపోయిన కొందరు ఉద్యోగులను తొలగించక తప్పలేదని చెప్పారు.

ఆ ఉద్యోగులలో యోగ్యతలు గల వారిని కుటుంబనియంత్రణ శాఖలో నియమిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

మాధ్యమిక పాఠశాలలలో 8 వ తరగతి

రాష్ట్రప్రభుత్వం 250 మాధ్యమిక పాఠశాలల్లో ఏడవ ఫారమ్ బదులు ఎనిమిదవ తరగతిని ప్రవేశపెట్టనున్నదని, నూతన పాఠ్య ప్రణాళిక సమన్వయించి రాష్ట్రములోని మిగిలిన పాఠశాలలో సమానం చేయడానికి యీ చర్య తీసుకోబడుతున్నదని విద్యా మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి చెప్పారు.

అప్పర్ ఎలిమెంటరీ పాఠశాలలపథకంపై అసెంబ్లీలో అరగంటపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ మంత్రి పై విధంగా చెప్పారు.

ఈ చర్చలో పాల్గొన్న శ్రీయుతులు వావిలాల, వి. విశ్వేశ్వరరావు, టి.కె.ఆర్. శర్మ, డి నీలకంఠయ్య, యమ్. రామగోపాల రెడ్డి వి. శివయ్య తదితరుల సూచనలకు విమర్శలకు సమాధానమిస్తూ ప్రభుత్వం నూతన సమన్వయ పాఠ్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. విశ్వవిద్యాలయంలో చేరేలోగా ప్రతి విద్యార్థి అప్పర్ ప్రయిమరీలో మొదటి నుండి 7వ తరగతివరకు చదవాలని, హైస్కూలులో 8 నుండి 10వ తరగతివరకు, హైయ్యర్ సెకండరీలో 11 నుండి 12వ తరగతివరకు విద్య వత్యనించవలసివుంటుందని విద్యా మంత్రి వివరించారు.

ఇప్పటివరకు వివిధ ప్రయోగాల అమలు తర్వాతనే ఈ నూతన సమన్వయ పాఠ్యక్రమము రూపొందిందని, రాష్ట్రంలోని కొన్ని మాధ్యమికపాఠశాలల మినహా అన్ని పాఠశాలలలో ఈవధానాన్ని అమలు పర్చారని, ప్రస్తుతము ఆమాధ్యమిక పాఠశాలలలో కూడా ఈపద్ధతి అమలులోకి రాగలదని విద్యామంత్రి చెప్పారు.

కోహిమాలో నాగ రాష్ట్ర అవతరణోత్సవాలు

కోహిమా, నవంబర్ 30

భారత యూనియన్ లో 16వ రాష్ట్రంగా నాగాల్యాండు ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నాగారాష్ట్రంలో నేడు వేడుకలు జరిగాయి. 1963 డిసెంబర్ మొదటి తేదీన నాగారాష్ట్రానికి రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ పాదం శోత్సవంచేశారు కోహిమాలో ప్రభుత్వ భవనాలు ఝుకాణాలు సంస్థలపై దీపాలు వెలిగించబడినవి. ఈ ఉత్సవాలు డిసెంబర్ 4వ తేదీతో ముగుస్తాయి.

1966 లో ఆహార రంగంలో క్లిష్ట పరిస్థితి

పార్లమెంటు సభ్యులకు అందచేసిన నివేదికలో సమీక్ష

న్యూఢిల్లీ, నవంబర్ 30

విదేశాలనుండి ఆహార ధాన్యాలు దిగుమతులు ఉంటాయని తలచినప్పటికీ ఈయేడు ఖరీఫ్ పంట దిగుబడిలో కనీసము 60 నుండి 70 లక్షల టన్నుల ఆహారధాన్యాల కొరత ఏర్పడనున్నందున 1966 లో ఆహారధాన్యాలు చాలా పొదుపుగా క్రమబద్ధముగా వాడుకొనడం అవసరమని స్పష్టమవుతున్నది.

రేపు లోకసభ దేశ ఆహార పరిస్థితి పై చర్చ జరిపే సందర్భంగా పార్లమెంటు సభ్యులకు ఆహార పరిస్థితిపై అందచేసిన సమీక్షలో సూచింపబడింది.

ఈయేడు దేశవ్యాప్తంగా వర్షపాతం 80 నుండి 40 శాతం తగ్గినది, సెప్టెంబర్ అక్టోబర్ నెలలలోలాగా వర్షాలు కురువకపోవడం వరి తొన్న మొదలగు పంటలకు చాలా నష్టం కల్గింది, ఇటీవలి సంవత్సరాలలో ఎప్పుడూ లేనంతగా ఆహార ఇబ్బంది సంభవించేలా ఉన్నది.

గత రెండు నెలలనుండి వర్షాలులేక పోవడంవల్ల ఖరీఫ్ పంటదిగుబడి తొలి అంచనాలకంటే చాలాతగ్గే అవకాశం ఉన్నది. మిన్న రాష్ట్రాలలో పంట కోతలు పూర్తి అయితేగాని నిశ్చయంగా తగ్గిపోయిన ఉత్పత్తి ఎంతో తెలియరాదు, మన విధానాలు మన పరిమితులకు అనుగుణముగా విదేశాలనుండి ఆహార ధాన్యాలు దొరక్కపోతే ప్రజలు ఎక్కువ త్యాగం చేయాల్సి ఉంటుంది.

రాష్ట్రావసరాల తీర్చడమే ఇబ్బందిగా ఉన్నదని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, నవం 30

ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు బియ్యము సరఫరా చేయలేదని రాష్ట్ర శాసనసభా కాంగ్రెసుపార్టీ సమావేశం తర్వాత ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల కాటకపరిస్థితులు ఏర్పడినవని రాష్ట్ర ప్రజల అవసరాల పూర్తిచేయడమే సమస్యగా ఉంటే ఇతర రాష్ట్రాలకు బియ్యం సరఫరా చేయలేమన్నారు.

1965-66 సంవత్సరఆహారవిధానా (నవంబర్ 65 నుండి అక్టోబర్ 66) న్ని ప్రస్తావిస్తూ ఈ నివేదికలో అన్ని రాష్ట్రాలలో చట్టబద్ధమైన రేషనింగుకు అంగీకరించబడినదని కలకత్తా మద్రాసు బొయంబత్తూరులలో చట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెట్టబడినదని ఢిల్లీలో డిసెంబర్ 15 నుండి స్టాచుటరీ రేషనింగ్ ప్రవేశపెట్టుకారని తెలుపబడినది. మిగతారాష్ట్రాలలోని పెద్ద పట్టణాలలో ఆనవరి 1966నుండి చట్టబద్ధమైన రేషనింగు అమలులోనికి రాగలదు. మిగతా పట్టణాలలో లభించే ఆహారధాన్యాల నిల్వలబట్టి దశల వారీగా రేషనింగు ప్రవేశపెట్టబడుతుంది. ఇప్పటికే చాలా పట్టణ ప్రాంతాలలో, కమోవా రేషనింగు కలదు 110 వేల సరస ధర దుకాణాల ద్వారా ఆహార ధాన్యాలు విక్రయించబడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు అధికంగా ధాన్యాన్ని సేకరించాలని లెవీని అమలు పరచాలని నిర్ణయించాయి.

ఆంధ్రప్రదేశ్ గత సంవత్సరము కొరత రాష్ట్రాలలో పంపకానికై కేంద్రానికి 7లక్షలటన్నుల బియ్యాన్ని సరఫరా చేసింది.

కాంగ్రెస్ పార్టీ నేటి సమావేశంలో ఆహార పరిస్థితిని రాష్ట్రములోని వివిధ జిల్లాలలో వర్షాభావం వల్ల ఏర్పడిన కాటక పరిస్థితిని చర్చించింది. పంట దెబ్బతిన్న ప్రాంతాలలో భూమిశిస్తు రెమిషన్ తకావి ఋణాల వసూలు ఆపడంతో చిన్న నీటి వనరుల కల్పించాలని వ్యవసాయపు బావుల తవ్వకానికి సబ్సిడీ ఇవ్వాలని లెవీ వసూలు చేయరాదని సభ్యులు సూచనల చేశారు. రేషనింగ్ పర్చాట్లుగూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయి. ముల్సిపాలిటీల సవరణ బిల్లు పరిశీలించబడినది కాని ఎట్టి నిర్ణయం తీసుకోనబడలేదు. ముఖ్యమంత్రి రేపు సాయంత్రము ప్రతిపక్ష నాయకుల కలిసి ఆహార పరిస్థితిని చర్చిస్తామన్నారు. ఈ సమస్య అన్నింటిని పరిశీలించడానికి రేపు మధ్యాహ్నము మంత్రిమండలి సమావేశం జరుగుతుంది.

ఇండియా-పాకిస్తాన్‌ల ఆర్థిక వ్యవస్థలు పతిరుకో పోతున్నాయి, వాని పరస్పర సంబంధాలు ఎలా ఉండబోతాయి, కమ్యూనిస్టు చైనా మరియు యునైటెడ్ స్టేట్సు ఎట్టి సంబంధాలు పెట్టుకుంటాయో ప్రెసిడెంట్ జాన్సన్ అయూబ్‌ఖాన్, ప్రధాని శాస్త్రి నుండి గ్రహించదలుస్తున్నారు. ఈదేశాల పట్ల యునైటెడ్ స్టేట్సు తన భద్రత విధానాలను నిర్ణయించుకొనడానికి ఈ ఉభయులతో ముఖాముఖి చర్చలను దాపరికం లేకుండా జరుపదలుస్తున్నాడు. శాస్త్రి-అయూబ్‌ల సలహాదార్లు తమతో వీరు జరిపే సంప్రదింపులలో పాల్గొనడాన్ని జాన్సన్ వాంఛించడం లేదు.

అని భారత దేశానికి ఇచ్చే ఆహార ధాన్యాల సహాయం భారత వ్యవసాయ వ్యవస్థను స్వయం సమృద్ధము చేసేందుకు వీలుగా వాడాలని భారీ పరిశ్రమలకన్నా ఇండియా మొదలు వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరుతున్నారు.

అయూబ్, ప్రధాని శాస్త్రితో జాన్సన్ సంప్రదించే అంశాలు

న్యూయార్క్, నవం 30

డిసెంబరు 14, 15 తేదీలలో పాకిస్తాన్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్‌తోను ఆతర్వాత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రితోను ప్రసిడెంట్ జాన్సన్ జరిపే చర్చలలో ప్రసిడెంట్ జాన్సన్ పెట్టబోయే చర్చలగూర్చి ఇక్కడి వర్తికలలో ఊహాగానాలు వస్తున్నాయి. ఇవి ప్రసిడెంట్ జాన్సన్ ఆలోచనలను ద్యోతకం చేస్తున్నాయి.

ఇండియా-పాకిస్తాన్‌లకు అమెరికా పెద్దపెట్టున సహాయ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి యునైటెడ్ స్టేట్సు ఆసియాలో సైనికంగా మోస్తున్న భారం (వియత్‌నామ్ యుద్ధంలో) న్ని ఈ దేశాలు గ్రహించి బలపరచాలని అమెరికన్ ఇచ్చే సహాయాన్ని ఈ దేశాలు స్వయం ఆధారితం కావడానికి వాడుకోవాలని, ముఖ్యంగా భారత ఉపఖండంలో స్థిరమైన శాంతి ఏర్పడాలని జాన్సన్ కోరగలడట.

ఆల్విన్ మెటల్ వర్క్సు మరనాగళ్ళ ఉత్పత్తి

హైదరాబాద్, నవం 30

జపానుసహకారముతో "ఇషికి" నమోనాలో విద్యుచ్ఛక్తితో నడిచే మరనాగళ్ళను ఉత్పత్తి చేయడానికి హైద్రాబాద్ ఆల్విను మెటల్ వర్క్సు నిర్ణయించింది.

ఈ మర వాగలిలో 8.5 హార్స్ పవర్ కల 2 సైకిల్ ఎయిర్ కూల్డు డీసెల్ ఇంజను ఉంటుంది. దీని లో పరికరాలనుమార్చడంద్వారా ట్రాక్టర్ మాదిరి నాగలిగా భూమి దున్నడానికి వివిధ ఇతర వ్యవసాయపనులకు దీనిని వాడుకో వచ్చును. కాని నుండి నీరు తోడటానికి గూడా ఇది పనికివస్తుంది.

వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఇతర ప్రముఖులసమక్షంలో రాజేంద్రనగర్‌లో ఇషికి విద్యుచ్ఛక్తి నాగలి ప్రదర్శింపబడింది. ఆల్విన్ మెటల్ వర్క్సు ప్రసిడెంట్ డి. పి. అగర్వాల్ ఈ మరనాగళ్ల ఉత్పత్తి కార్యక్రమాన్ని నికతపరచుకొనడానికి డిసెంబర్ 15న జపాన్ వెళ్ళుతున్నారు. 1966 ఫిబ్రవరి మొదటి వారములో వస్తారు. ఒప్పందంపై సంతకాలు చేసుకున్న తర్వాత 15 నెలలలోగా ఉత్పత్తి ప్రారంభమవుతుంది. ఏటా 12 వేల యూనిట్ల ఉత్పత్తి ఏర్పాటుచేసుకొనబడుతుంది. తొలిసంవత్సరం 50 శాతం దేశీ పరికరాలు ఈ నాగలిలో ఉంటాయి. రెండవ సంవత్సరం 80 శాతం, మూడవ సంవత్సరం పూర్తిగా దేశీ సామగ్రితోనే ఈ మరనాగళ్లు తయారౌతాయి.

అమెరికాలో అయూబ్ ఎత్తుగడలు

ప్లెబిసైట్ వదులుకొనేట్లు, మధ్యవర్తుల సమక్షంలో తన షరతులామోదింపబడేట్లు ప్రతిపాదిస్తాడట

న్యూయార్కు, నవంబర్ 30

పాకిస్తాన్‌లోని అమెరికా పత్రికా విశేషకులు రిపోర్టులనుబట్టి అమెరికా అధ్యక్షుని, అయూబ్ కలుసు కొన్నప్పుడు, కాశ్మీరు విషయములో ప్రతిపాదించనున్న విషయాలు, అనుసరించదలచిన ఎత్తుగడలు తెలియవస్తున్నాయి.

అమెరికా బ్రిటనులు ప్లెబిసైట్ విషయములో అనుకూల పైఖరి ప్రదర్శించటము లేదన్న విషయాన్ని పాకిస్తాన్ అధ్యక్షులు గ్రహించాయి. అందుచేత, మధ్యవర్తుల సమక్షములో చర్చలు జరిపి, కాశ్మీరు సమస్యను పరిష్కరించాలని సూచిస్తారని, ప్లెబిసైట్ జరుపాలన్న షరతును ఉపసంహరించటము, పరిష్కారానికి కాను పడే కహ తహకు నిదర్శనమని అయూబ్ ఖాన్ చెప్పుకొంటారని అమెరికా విలేఖరుల రిపోర్టులవల్ల తెలియవస్తున్నది.

కాశ్మీరులో ప్లెబిసైట్ జరుపాలన్న వాదాన్ని అయూబు విడనాడినా, మరొకదాన్ని సాధించుటకు పిరుయత్నిస్తున్నట్లు కాల్టి మోర్ సన్ అన్న అమెరికా పత్రిక వ్రాసింది.

భారత దేశముతో తాము చర్చలు జరిపేటపుడు, తమ షరతులను భారత దేశము అంగీకరించేట్లు చేయుటకు, అమెరికా పత్తిడిని ప్రయోగించాలని కూడా పాకిస్తాన్ అధ్యక్షులు కోరుతున్నట్లు తెలుస్తున్నది.

అమెరికా ఆర్థిక సైనిక సహాయం తిరిగి కొనసాగించాలని కూడా అయూబు కోరగలరని తెలుస్తున్నది.

పాకిస్తాన్ వలె భారతదేశముకూడా అమెరికా ఆర్థిక సైనిక సహాయము కొనసాగాలనే కోరుతున్నది.

అధ్యక్షులు అయూబునువట్టి చేతులతో పంపకూడదు; అయూబుకు పనైనా ఇచ్చినందుకు భారత దేశానికి కోపము రాకుండా చూడాలి; అందుచేత ఈ ఒక్క సమస్యను పరిష్కరించటము అమెరికాకు ఒక సవాలుగా తయారైనదని "కాల్టి మోర్ సన్" పత్రిక వ్రాసింది.

దేశవ్యాప్తంగా ధాన్య సేకరణ వ్యాపారం

భారతాహార సంస్థ చేపట్టడానికి మరో ఏడాది పడుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం

న్యూఢిల్లీ, నవం 30

భారతాహార సంస్థకు నష్టం ఏర్పడే అవకాశం ఏమీ లేదని కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో తెలియజేశారు.

దేశముతటా ఆహార ధాన్యాల సేకరణను భారతాహార సంస్థ చేపట్టాలంటే మరోఏడాదిపడుతుందని ఆయన మరోప్రశ్నకు జవాబిచ్చారు.

భారతాహార సంస్థ కార్యకలాపాలు కేవలం దక్షిణ రాష్ట్రాలకే ఎందుకు పరిమితమయ్యాయని శ్రీ ఇంద్రజిత్‌గుప్త ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాలకు ముఖ్యముగా తూర్పు రాష్ట్రాలకు సంస్థ కృషిని విస్తరించ జేయవచ్చునని సూచిస్తూ ఆయన ఇతర రాష్ట్రాలు సంస్థను వ్యతిరేకించాయా అనిఅడిగారు.

శ్రీ సుబ్రహ్మణ్యం జవాబిస్తూ వ్యతిరేకించే సమస్యే లేదని భారతాహార సంస్థ తన కార్యకలాపాల్ని విస్తరించేముందు తగు అనుభవం సంపాదించాలనీ అన్నారు. ప్రభుత్వరంగములోని ఏ సంస్థనైనా ధ్వంసంచేయాలంటే అన్ని రకాల జాగ్రత్తలూ దానిచుట్టూ పెట్టి నిర్వహించుటమేమార్గమనీ ఆ పని భారతాహార సంస్థపట్ల చేయదలచుకోలేదనీ శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. విస్తృత కార్యక్రమాన్ని నిర్వహించే సత్తువ సంపాదించేట్లు ప్రభుత్వందాన్ని పటిష్టం చేయడం జరుగుతున్నదన్నారు.

అంతకు పూర్వము ఒక ప్రశ్నకు దిప్యూటి ఆహారమంత్రి శ్రీ డి. అర్. చవ్వన్ జవాబిస్తూ యావత్తు దేశములోనుధాన్య సేకరణను చేపట్టి ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించే అభిప్రాయంలేదన్నారు.

నేపాల్ రాజుకు గౌరవ సాహిత్య డిగ్రీ

వారణాసి, నవంబర్ 30

బనారస్ హిందూ విశ్వవిద్యాలయము ప్రత్యేక పాత్రతోత్సవంలో నేపాల్ రాజు మహేంద్రకు సాహిత్యములో గౌరవ డిగ్రీని బహూకరించింది. ఈ స్నాతకోత్సవానికి విశ్వవిద్యాలయ ఛాన్సలర్ మహ్మూఖాశ్మీర్ గవర్నర్ డా॥ కరణ్ సింగ్ అధ్యక్షతవహించారు.

జంటనగరాల్లో సరఫరా అవుతున్న నాసిరకం బియ్యం

శాసన సభలో శ్రీ పిల్లలమర్రి చే బియ్యం నమూనా ప్రదర్శనం

హైదరాబాదు, నవం 30

ఈరోజు శాసనసభలో రాష్ట్రములో వర్షాభావంవల్ల ఏర్పడిన కాటక పరిస్థితులపైచర్చ జరుగుతుండగా ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు కొంత సంచలనాన్ని లేవదీశారు.

జంటనగరాలలో ప్రజలకుచౌకధరల షాపుల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం ఎంత అధ్వాన్నంగా వుంటున్నాయో శ్రీ వెంకటేశ్వర్లు బియ్యం నమూనాలుతెచ్చి సభలో చూపారు. ఈ రకం బియ్యాన్ని మంత్రులు తీసుకొని, వండించుకొని తినిచూస్తే ప్రజలకు ఎలాంటి బియ్యం సరఫరా అవుతున్నాయో ప్రత్యక్షంగా తెలుస్తుందని శ్రీ పిల్లలమర్రి విమర్శించారు. ఇటీవల కాను శ్రీ తెన్నేటి విశ్వనాథంతో పాటు నగరంలోని కొన్ని చౌకధరల షాపులకు వెళ్ళి బియ్యాన్ని స్వయంగా చూడగా అందులో ఒక పెద్దరాయిలా అగుపడిందని అది తీసిచూస్తే అట్టకట్టుకపోయినబియ్యంపెడ్డమనుషులు తినవలసినదికాదని ఆయన స్పష్టపర్చారు. ప్రభుత్వం సరఫరాచేస్తున్న బియ్యాలోంచి తాను తెచ్చిన నమూనాను చూపిన తర్వాత అనంతపూర్ జిల్లాలోని కాడపర్తి ప్రాంతంనుండి తేలిపిన బియ్యం నమూనాను ఆయన డిప్యూటీ స్పీకర్ శ్రీ వానుదేవ్ బాయక్‌కు చూపారు.

ఆ సందర్భంలో అప్పుడే సభలోకి ప్రవేశించిన ఆహార మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి ఈ ఉదంతాన్నివిని తాను తీరోజైనా సభ్యులతోపాటు నగరంలోని షాపులకు వెళ్ళి స్వయంగా బియ్యాన్ని పరిశీలించడానికి సిద్ధమేనని పక్షపాతంగా అంగీకరించారు ఇలాంటి నాసిరకం బియ్యం సరఫరా అవుతుంటే వెంటనేవాటిని ఆపివేయవలసిన ధర్మం ప్రభుత్వానిదని మంత్రి హామీఇచ్చారు.

శ్రీ వి.కె. ఆదినారాయణ రెడ్డి (కమ్యూ) చర్చలో పాల్గొంటూ ప్రభుత్వము వెంటనే రాయలసీమ జిల్లాలను వైజాగ్, శ్రీకాకుళం జిల్లాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలనికోరారు. ఈ ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలుగా రోడ్ల నిర్మాణం కాకుండా తుంగభద్ర కాలువ రెండో భాగాన్ని గండికోట, పులివెందుల గుంతకల్ కాలువల నిర్మాణాన్ని ప్రారంభించి శాశ్వతంగా కరువు నివారణను కలిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ చర్చలో శ్రీయుతులు కృష్ణం రాజ్ బహదూర్ (కాం), రామచంద్ర దేశ్‌పాండే (స్వత), వి. సుబ్బయ్య (కమ్యూ) కూడా పాల్గొంటారు.

పాకిస్తాన్ యుద్ధ విరమణ ఉల్లంఘనలు

కృష్ణగంగానది దాటడానికి పాక్ సైనికులు చేసిన ప్రయత్నవైఫల్యం

న్యూఢిల్లీ నవం 30

జమ్మూకాశ్మీర్‌లోని తిత్వాల్‌కు ఈశాన్యం గాల కృష్ణగంగా నదిని దాటడానికి పాకిస్తాన్ గస్తీదళం నిన్న చేసిన ప్రయత్నం విఫలంచేయబడినదని ఇక్కడికిచేరిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

భారతసైనికులు ఈ చొరబాటు దార్లపై కాల్పులు జరుపగా ముగ్గురు పాకిస్తానీలు పడిపోయారు. మిగతావారు పారిపోయారు. ఇదేరోజు పాకిస్తాన్ సైనికులు మరఫిరంగులు ఫిరంగులతో మొఘార్ గలుతి ప్రాంతాలలోని భారతస్థావరాలపై కాల్పులు జరిపారు. భారతసైనికులు ఎదురు కాల్పులు జరుపడంవల్ల ఏడు పాకిస్తాని బంకర్లు ధ్వంసమైనాయి. కార్గిల్ హతీపీర్ కనుమ పూంచ్ మొఘార్ రూంగర్ తౌరియన్ అఖ్నూర్ విభాగాలలో పాక్ సైనికులు తమ పరిస్థితిని మెరుగుచేసుకొన ప్రయత్నిస్తున్నారు. లాహోర్ విభాగంలో జల్లో ఫిరోజ్‌పూర్ ప్రాంతాలలో పాక్ సైనికులు కాల్పులు సాగించారు. సియాల్‌కోట్ విభాగంలోని ఫిల్లోరా ప్రాంతంలో పాక్ సైనికులు కందకాలు తవ్వుతుండగా కాల్పించింది. రాజస్థాన్ విభాగం లోని వైజలాల్ ప్రాంతంలోని మన స్థావరంపై పాకిస్తాన్ సైనికులు కాల్పులు జరిపారు.

బర్మానుండి వస్తున్న కొందరీకులు

న్యూఢిల్లీ, నవం 30

బర్మా నుండి లక్ష మంది భారతీయులు స్వదేశానికి వచ్చారని మరో లక్ష మంది భారతదేశానికి తిరిగి రావడానికి తమ పేర్ల నమోదు చేయించుకున్నారని నేడు రాజ్యసభలో విదేశ వ్యవహారాల మంత్రి దినేశ్‌సింగ్ తెలిపారు. బహుశః ఇంకా ఎక్కువమందే రావచ్చున్నారు, వీరు బర్మాలో వదలివచ్చే ఆస్తి విలువ ఎంతో తాము చెప్పలేమని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ వీరు అన్నారు. బర్మా ప్రభుత్వం ఈ విషయాన్ని పర్యవసానాలలోపరిష్కరించడానికి సిద్ధంగా వున్నదన్నారు.

Andhra Matric Sept. 66

(Commencing on 6-12-65)

Boy and girl candidates who have studied upto 8th class or so and wish to take the Matriculation Examination of the Andhra University in Sept. 66 should join us atonce. The course comprises 5 simple subjects Telugu is not compulsory. Media: provided English and Telugu. Timings: Boys-Morning; Girls-Afternoon.

Osmania Matric: Sept. 66

(Commencing on 6-12-65)

Boy and Girl candidates who intend to appear at the Matriculation Examination of the Osmania University in Sept. 66 should join us on or before 6-12-65. The course comprises 5 simple subjects: Telugu is not compulsory. Media provided English only. Timings: Boys-Morning; Girls: Afternoon.

Join with confidence - join atonce the most reputed, reliale and renowned institution of Andhra Pradesh. For further details please dial 34936 or contact personally or remit 50 paise by M. O.

People's Tutorial College

Gunfoundry Road, Hyderabad.

రాజధానిలో వినియోగదారుల సహకార సంఘాలు

ఏర్పాటునుగూర్చి జిల్లాలవారి సమావేశము పరిశీలన

హైదరాబాద్, నవంబరు 30

వచ్చే జనవరి మాసములో అంట నగరాలలో రేషనింగ్ ప్రవేశపెట్టే సందర్భంలో సహకారశాఖలో మహిళలను అధికంగా నియోగించాలని రాష్ట్ర ప్రభుత్వ సహకార శాఖా మంత్రి శ్రీ శ్రీ లోకటరావు స్వామి సూచించారు. శాసన సభ్యులు, మునిసిపల్ కౌన్సిలర్లు, గ్రామీణ సాంఘిక, వైజ్ఞానికసంస్థల ప్రతినిధులు- వీరి సంయుక్త సమావేశం హైదరాబాదు సహకార యూనియన్ ఆధ్వర్యాన నిన్న జరిగింది. ఈ సమావేశములో ప్రారంభోపన్యాసం చేస్తూ సహకార శాఖామంత్రి శ్రీ లోట రామస్వామి, మహిళలకు విచక్షణా జ్ఞానం అధికం కనుక రేషనింగ్ స్కీము నిర్వహణకు మహిళలను నియోగిస్తే, దుకాణాలను అరికట్టి, పాడుచేయగలరని అన్నారు.

సహకార రంగములో తర్ఫీదు పొందిన వారి అవసరతను వివరిస్తూ, సహకారమంత్రి, సహకార రంగములో ప్రభుత్వపు పాత్ర తగ్గాలనీ, ప్రజలు అధికంగా ఇందులో పాల్గొనేట్లుచేయాలనీ అన్నారు.

అంటనగరాలలో వినియోగదారుల సహకార సంఘాలు యెంతవరకు వినియోగదారులకు సేవ చేయగలవో శోధించుటకే ఈ సమావేశాన్ని ఏర్పరచినట్లు సహకార యూనియన్ అధ్యక్షులు శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ అన్నారు. నగరంలో పలు ప్రాంతాలలో కమిటీలను ఏర్పరచి ఈ విషయాన్ని చర్చించాలని తాము నిశ్చయించినట్లు వీరు వెల్లడించారు. జనవరిలో అంటనగరాలలో రేషనింగ్ ప్రవేశపెట్టబడనున్నది కనుక ఈ విచారణ అవసరమైనదని శ్రీ లక్ష్మణ్ బాపూజీ అన్నారు.

తెనుగు భాషాభివృద్ధి

సమీక్షకై ఉన్నత సాయికమిటీ ఏర్పాటు చేసే ఉద్దేశం లేదని శ్రీ బలారామిరెడ్డి

హైదరాబాదు, నవం 30

రాష్ట్ర విద్యా శాఖా మంత్రి శ్రీ ఎ. బాలరామిరెడ్డి శాసన సభలో శ్రీ కూర్మాచార్యులు అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ తెనుగు భాషాభివృద్ధికోసం తీసికొన్న చర్యలను సమీక్షించు నిమిత్తము ప్రభుత్వానికి ఉన్నత స్థాయి కమిషన్ ఒక దానిని ఏర్పాటు చేయు ఉద్దేశము లేదని ప్రభుత్వమే తగు చర్యలు తీసికొంటుందని అన్నారు.

తెనుగు భాషాభివృద్ధికోసం ప్రభుత్వము తీసికొన్న చర్యలు వివరిస్తూ ఇందు నిమిత్తము 5 గురు సభ్యులు గల ఒక రాష్ట్ర సంఘం ఏర్పాటు చేయబడిందని ఈ సంఘము పలు సమావేశాలు జరిపి సలహాలు ననుసరించి ఉన్నత పరిశోధనలు కలిగిన్ని గ్రంథాలు ఆంధ్రప్రదేశ్ సాహిత్య పరిషత్ అధ్యక్షుల వారు ప్రచురించబడి కొన్ని టికి బహుమతులు కూడా బహూకరించ బడ్డాయని మంత్రి వ్యక్తపరిచారు. తెలుగు భాషకు తెలుగు నిఘంటువు, విజ్ఞాన శాస్త్రములపై 12 గ్రంథాల తయారీ, కొత్త దొర తెనుగు-ఇంగ్లీషు నిఘంటువు, హిందీ, ఇంగ్లీషు, ఉర్దూ మాతృ భాషగా గల యువకులకు తెనుగు స్వలోధిని పునర్ముద్రణ మొదలగు కార్యక్రమాలు ప్రస్తుతం జరుగుతున్నాయని కూడా మంత్రి వివరించారు.

తెనుగు భాషలో పట్టాలు పొందదలచేవారికి 4 సంవత్సరాలపాటు, సంవత్సరంలో 10 నెలలకు, నెలకు 60 రూపాయలవంతున 500 స్కాలర్ షిప్పులు ఏర్పాటు చేయబడ్డాయని, ఇవి కాక ఇతర మైన స్కాలర్ షిప్పులు 50 ఏర్పాటు చేయబడ్డాయని మంత్రి తెలియ జేశారు.

అధికార భాషగా తెలుగు:- తెనుగు భాషను అధికార భాషగా అమలులోకి తెచ్చుటకు తగు మైన పదజాలాన్ని తయారు చేయుటకు అప్పారావు దేవర కాళేశ్వరరావు సంఘము ఏర్పాటు చేయబడిందని, తెనుగు టైపు రైటర్లు తయారు చేయుటకు చర్యలు తీసికొంటున్నాయని దాదాపు 0000 తెనుగు టైప్ రైటర్లు తయారు కావలసి వచ్చునని తెనుగు షార్టు హ్యాండు మాన్యూలు ఒకటి తయారు కాబడిందని మంత్రి స్పష్టం చేశారు.

తెనుగు అధికార భాషగా ఉపయోగించుటకు ప్రభుత్వోద్యోగులలో అనేకులు తెనుగు రానివారు ఉండడము ఒక పెద్ద ఆటంకముగా ఏర్పడిందని, వీరందరు తెనుగు నేర్చుకొనుటకు తగు ఏర్పాట్లు చేయబడుతున్నాయని, న్యాయ శాఖలో తర్జుమా విభాగ మొకటి ఏర్పాటు చేయబడిందని, తెలుగు అధికార భాషగా అమలులో పెట్టుటకు ప్రభుత్వము ఒక ముసాయిదా బిల్లు తయారు చేయుచున్నదని మంత్రి తెలియ జేశారు.

చాంద్ర విశ్వావసు సం॥
మార్గశిర శుద్ధ అష్టమి
రా 12-1 శతభిషం రా 8-2
రాత్రి 3-4 మొ: 4-40 వరకు
(శాలివాహన శకము: 10-9-1887)
1-12-1965 బుధవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

1 డిసెంబరు 1965 బుధవారం

వైజ్ఞానిక గ్రంథాలు- విదేశ మారకము

—o—

ప్రస్తుతము మన దేశము యెదుర్కొనుచున్న క్లిష్ట సమస్యలలో విదేశ మారకము ప్రధానమైనది. దేశ రక్షణ, ఆహారము, పారిశ్రామికాభివృద్ధి అవసరాలకు కావలసిన దిగుమతులను చేసికొనుటకు తగినంత విదేశ ద్రవ్యము మనకు లేదు. ఎగుమతుల ద్వారా యీ ద్రవ్యమును సంపాదించుకొనుశక్తి మన దేశానికి ప్రస్తుతము లేదు. అందుచేత తగినంతగా ఎగుమతులు అభివృద్ధి చెంది అవసరమైన విదేశ మారకము సంపాదించునంతవరకు దిగుమతులను తగ్గించుకొనక తప్పదు. అయితే ఈతగ్గింపులో కొంత విచక్షణను గూడా చూపవలసి యుండును. ఎందుకనగా కొన్ని వస్తువుల దిగుమతి మన దేశ శ్రేయస్సుకు అత్యంత ఆవశ్యకమైనది; మరియు అనివార్యమైనది. ఇటువంటి అనివార్యమైన వస్తువులలో వైజ్ఞానిక గ్రంథాలను గూడా పేర్కొనవలసి యుండును.

మూడు నాలుగు నెలల క్రిందట విదేశాలనుండి వైజ్ఞానిక గ్రంథాలను తెప్పించునడానికి కేటాయించిన డబ్బును మూడింట రెండు వంతులు తగ్గించుట జరిగినదని ఒక వార్త ప్రకటితమైనది. ఇది పాఠక ప్రపంచానికి, విద్యార్థిలోకానికి ఆశాభంగము కలిగించినది. నాలుగు రోజుల క్రిందట రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భమున వాణిజ్య శాఖ డిప్యూటీ మంత్రి యీ విషయమై ఒక ప్రకటన చేసినారు. గడచిన రెండు సంవత్సరాలలో కేటాయించిన డబ్బులో సగము కూడా వినియోగ పడలేదనియు, అనగా ఏడు ఏడున్నర కోట్లు కేటాయించగా మూడు మూడున్నర కోట్లు మాత్రమే విదేశాల నుండి పుస్తకాల కొనుగోలునకు వినియోగమైనదనియు వాణిజ్యశాఖ డిప్యూటీ మంత్రిగారు వివరించి యీ కారణము వలననే యీ సంవత్సరము పుస్తకాల కొనుగోలుకు తొంభై లక్షలు మాత్రమే కేటాయించినట్లు చెప్పినారు. కాని యీ కారణము అంత తృప్తికరముగా లేదు. కావున యీ తగ్గింపు సహేతుకముగా నున్నదని చెప్పుటకు వీలులేదు. ఈ తగ్గింపువలన వైజ్ఞానికాభివృద్ధికి తీవ్రమైన ఆఘాతము కలుగగలదు.

అధునిక విజ్ఞానానికి సరిహద్దులను కల్పించుట సమర్థనీయము కాదు. విదేశాలలో వేగాతివేగముగా జరుగుచున్న వైజ్ఞానిక అభివృద్ధిని మనము విస్మరించుటకు వీలులేదు. సైన్స్ మొదలైన వైజ్ఞానిక రంగాలలో అనేక పాఠ్య గ్రంథాలను మనము విదేశాల నుండి తెప్పించుకొనక తప్పుటలేదు. చౌకబారు పుస్తకాలు పత్రికలు మొదలయిన వాని కొనుగోలును ప్రభుత్వము తగ్గించిన తగ్గించవచ్చును. కాని ఆధునిక వైజ్ఞానిక శాస్త్రానికి సంబంధించిన ముఖ్య గ్రంథాల కొనుగోలు మనకు అనివార్యమయి యున్నది. అందుచేత ప్రభుత్వము విదేశ మారకము కేటాయింపును తగ్గించుటకు బదులుగా విదేశాలనుండి తెప్పించుకొనవలసిన పుస్తకాల శ్రేణులను నిర్ణయించుట జరుగుండగలదు. బ్రిటిషు కౌన్సిల్ వంటి సంస్థలు ప్రచురించుచున్న పుస్తకాలు విశేషించి పాఠ్యగ్రంథాలు మన విశ్వవిద్యాలయ విద్యార్థులకు అత్యంత ఉపయోగకరమయి యున్నవి. విశ్వవిద్యాలయాల, కళాశాలల గ్రంథాలయాలలో, జాతీయ గ్రంథాలయాలలో, యితర ముఖ్యమయిన గ్రంథాలయాలలో అనివార్యముగా నుండవలసిన పుస్తకాలు అమెరికా, రష్యా, ఇంగ్లండు మొదలగు దేశాలలో ప్రకటితమగుచున్నవి. ఆ పుస్తకాలలోని విజ్ఞానము మన విద్యార్థులకు, పాఠకులకు అత్యంత ప్రయోజనకారిగా నున్నది ఇటువంటి ఉత్తమ గ్రంథాలను కొనుగోలును పరిమితము చేయుట సంభావ్యము కాజాలదు. కావున కేంద్ర ప్రభుత్వము యీ విషయమును పునరాలోచించి యీ కేటాయింపులోని తగ్గింపును ఉపసంహరించగలదని విశ్వసించుచున్నాము.

ప్యాసెంజర్ రైలుపై నాగుల కాల్పులు

ముగ్గురి మరణము: నలుగురికి తీవ్రగాయాలు

గౌహతి, నవంబరు 30

ధన్‌బాయ స్టేషనుకు వెళుతున్న ఒక ప్యాసింజరు రైలు మీద దుండగులు కాల్పులు జరుపుట వల్ల ముగ్గురు ప్రయాణీకులు తక్షణమే మరణించారు. నల్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుండగులు అజ్ఞాతవాసాలు అయివుండవచ్చని అనుకొంటున్నారు.

మరణించినవారిలో ఒకరు రైల్వే ఉద్యోగి; రెండవవారు రైల్వే రక్షణ నిర్బంధికి రెండవ ఉద్యోగి; మూడవవారు 60 సంవత్సరాల మహిళ.

రైల్వే రక్షణనిర్బంధితోనూ, ప్రథమ చికిత్సాలబ్ధితోనూ ప్రత్యేక రైలు సంఘటన జరిగిన స్థలానికి వెళ్ళిరాలేకపోయినవారికి రైల్వేశాఖ నష్టపరిహారం చెల్లించింది.

రాష్ట్రంలోని 17 జిల్లాలకు కాటకపరిస్థితి

వచ్చే 2 నెలల్లో మంచినీటి కరువుకూడా ఏర్పడే సూచన

తక్షణచర్యలకై నేడోరేపో మంత్రిమండలి అత్యవసర సమావేశం

హైదరాబాదు, నవంబరు 30

ఈసంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన కాటక పరిస్థితులు ఇటీవలి సంవత్సరాల్లో ఎన్నడూ సంభవించనంత తీవ్రస్థాయిలోఉన్నట్లు నేడు శాసనసభలో రివెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ప్రకటించారు. ఈయేడు కాటకస్థితి రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 17 జిల్లాలకు వ్యాపించడము మరీ రాశాజనకంగా ఉందని ఆయన అన్నారు.

రాష్ట్రములో కాటకపరిస్థితిని, ఆహారస్థితిని చర్చించడానికై నేడు శాసనసభలో రివెన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డిఒక ప్రతిపాదన తెచ్చారు.

తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి కృష్ణ, గుంటూరు, నెల్లూరు మున్నగు డెల్టాప్రాంతాల్లోని మెట్టకాలూ కాల్లోకూడా ఈయేడాగి కాటక పరిస్థితులేర్పడినట్లు శ్రీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు, అనంతపూర్, విశాఖపట్నం, నల్గొండ, ఖమ్మంజిల్లాలు ఈ కాటక స్థితివల్ల ఘోరంగా దెబ్బతిన్నాయని రివెన్యూ మంత్రి వెల్లడించారు.

పరిస్థితి తీవ్రతను గురించి సవిస్తరముగా దర్యాప్తుచేసి ప్రభుత్వానికి సమగ్రంగా నివేదించాల్సిందిగా ఆయా జిల్లాలకలెక్టర్లను ఆదేశించినట్లు కూడా మంత్రి చెప్పారు. పరిస్థితిని స్వయంగా తెలుసుకొనేందుకు మంత్రులు కూడా కొన్ని కొన్ని జిల్లాలకు తేలాయించుకొని పర్యటించేందుకు తలపెట్టబడిందన్నారు.

కొన్నిజిల్లాలలో తీవ్రంగా ఆహారం కొరత ఏర్పడింది. ప్రభుత్వానికి సమగ్రంగా నివేదించాల్సిందిగా ఆయా జిల్లాలకలెక్టర్లను ఆదేశించినట్లు కూడా మంత్రి చెప్పారు. పరిస్థితిని స్వయంగా తెలుసుకొనేందుకు మంత్రులు కూడా కొన్ని కొన్ని జిల్లాలకు తేలాయించుకొని పర్యటించేందుకు తలపెట్టబడిందన్నారు.

కొన్నిజిల్లాలలో తీవ్రంగా ఆహారం కొరత ఏర్పడింది. ప్రభుత్వానికి సమగ్రంగా నివేదించాల్సిందిగా ఆయా జిల్లాలకలెక్టర్లను ఆదేశించినట్లు కూడా మంత్రి చెప్పారు. పరిస్థితిని స్వయంగా తెలుసుకొనేందుకు మంత్రులు కూడా కొన్ని కొన్ని జిల్లాలకు తేలాయించుకొని పర్యటించేందుకు తలపెట్టబడిందన్నారు.

జిల్లా జిల్లాగా 20 జిల్లాల కలెక్టర్లను రాజధానికి రావించి ప్రభుత్వం వారితో ఆయాజిల్లాలలోని పరిస్థితిని పర్యాలోచించిందనీ ఈకాటక స్థితిని గురించి చిరకాలావలోకనము చేసేందుకు రేపటెల్లుండిలో రాష్ట్ర మంత్రివర్గము సమావేశము కాలోనున్నదనీ తక్షణం గైకొనదగు చర్యలు ఆ సమావేశములో నిర్ణయించబడుతాయనీ మంత్రి శ్రీరామచంద్రారెడ్డి వెల్లడించారు.—

యు.పి.లో నిరబంధ మందున్న పదిమంది కమ్యూనిస్టులు

విడుదలచేయబడాని అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వు

అలహాబాద్, నవం 30

ఉత్తరప్రదేశ్ భారత రక్షణ నిబంధనల్రింద ప్రస్తుతం నిర్బంధములో వున్న కమ్యూనిస్టులు 10 మందిని విడుదల చేయాల్సిందిగా ఈవేళ అలహాబాద్ హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వు చేసింది.

పదిమంది కమ్యూనిస్టులు పెట్టుకున్న హెబియస్ కార్పస్ దరఖాస్తును అలహాబాద్ హైకోర్టు ఆమోదిస్తూ వారిని నిర్బంధంలో ఉంచడానికి అవసరమయినంత సమాచారం అధికారులవద్ద లేదన్నడివిజన్ బెంచ్ తీర్పులో పేర్కొనబడింది. .....

ట్రిబ్యూనల్ విచారించిన కేసులు

సర్వీస్ కమిషన్ సలహా అవసరం లేదు

హైదరాబాదు, నవం 28

ప్రభుత్వోద్యోగులలో క్రమశిక్షణ విషయమై ట్రిబ్యూనల్ చర్యతీసికొన్న తదుపరి ఆ కేసుల విషయమై సర్వీసు కమిషనుకు తెలుపడంలేదు.

ఈ విషయాన్ని కమిషన్ వారు తమ 1964-65 సంవత్సరం నివేదికలో పేర్కొంటారు.

కమిషన్ ఈ విషయమై ప్రభుత్వముతో సంప్రదిస్తూ, ట్రిబ్యూనల్ ఒక న్యాయస్థానము కాదనీ, ఒక విచారణ సంఘమేనని, వీరు తమ విచారణ పూర్తి కాగానే భారతీయ రాజ్యాంగ విధానం 320 (3) నిబంధన ప్రకారం ప్రభుత్వం తుదితీర్పులు జారీచేయులోపుగా కమిషన్ వారి అభిప్రాయాన్ని తెలిసికోవలసి అన్నారు. కేంద్రప్రభుత్వం కూడా ఇట్టి పరిస్థితులలో న్యాయాధిపతులు విచారణజరిపినప్పుడు తుదితీర్పులివ్వక పూర్వము యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారిని సంప్రదిస్తారు రాష్ట్ర ప్రభుత్వ గుర్తుకు తెచ్చారు

రాష్ట్రప్రభుత్వం ఇట్టివిషయాలలో కమిషన్ వారితో సంప్రదించిన పిదాప్రాయాలువచ్చి ఆలస్యము జరుగవచ్చునని, ఇట్టి సంప్రదింపులు అనవసరమని, ప్రస్తుత విధాన ప్రకారమే ఇక మీదటకూడా జరగాలని తమ నిర్ణయాన్ని కమిషన్ వారికి తెలిపింది.

శ్రీ వేదప్రకాశ్ దుసాంజ్ రచించిన "రాండంఫాట్స్ ఆన్ది ఇండో-పాక్ కాన్ఫ్లిక్టుస్" అనే గ్రంథాన్ని నవంబర్ 27న ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఆవిష్కరించారు.

రాష్ట్రంలో ఆర్థిక క్లిష్ట పరిస్థితి

శాసన మండలిలో డా. చెన్నారెడ్డి ప్రస్తావన

హైదరాబాదు, నవం 30

రాష్ట్ర ఆర్థికమంత్రి డా॥ యం. చెన్నారెడ్డి నిన్న శాసన మండలిలో మాట్లాడుతూ రాష్ట్రము ఆర్థికంగా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నదని, ఇందుమూలముగా ప్రణాళిక కార్యక్రమములో కోత కోయవలసిన పరిస్థితి ఏర్పడి దని, దీనికి తోడు వర్షాభావంవల్ల రాష్ట్రంలో కాటక పరిస్థితులు ఏర్పడ్డాయని తెలియజేశారు

కాబట్టి ప్రజలందరూ మన జవానులు యుద్ధభూమిలో పట్టన్ ట్యాంకులను సేబర్ జెట్ విమానాలను దైర్యోత్సాహాలతో ఎదుర్కొన్నట్లు ప్రస్తుత పరిస్థితులను ధైర్యముతో దృఢ నిశ్చయముతో ఎదుర్కోవాలని ఉద్బోధించారు,

నాన్‌గజెటెడ్ ఉద్యోగులు

ఆదనపు ఖర్చుకుగాను 14 కోట్ల రూపాయలు గాంటు కావాలన్న సప్లిమెంటరీ డిమాండ్సుపై శాసన మండలిలో జరిగిన చర్చ సందర్భాన ఆర్థికమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో కష్టపడి పనిచేయు నాన్‌గజెటెడ్ ఉద్యోగుల విషయంలో ప్రభుత్వానికి పక్షపాతి అనక్తిలేదని అనుకోరాదనీ వీరికి సాధ్యమైనంత సహాయము చెయ్యాలని ప్రభుత్వము కృషిచేస్తున్నదనీ తెలియజేశారు

కేంద్ర ప్రభుత్వానికి పే కమిషన్ వారి నిర్ణయాన్ని తెలియజేస్తూ అందు మూలముగా రాష్ట్రమునకగు ఖర్చు విషయం వారికి తెలుపుతూ, వాగ్దాన ఘటనాన్స్ కమిషన్ వారినిపార్సునను సరించి ఈ ఆదనపుఖర్చు శక్తిని గురించి ఆలోచించాలని అభ్యర్థించామనిమంత్రి తెలియ జేశారు.

ఎరువుల ఫ్యాక్టరీనిర్మాణ విషయములో కోస్తా జిల్లాలవారికి ప్రభుత్వం తగు సహాయము చేయడములేదన్నవిమర్శకు జవాబిస్తూ ప్రభుత్వము. నీరు. విద్యుచ్ఛక్తి సప్లయిశాక ఒక కోటి రూపాయలు ఇందునిమిత్తం వెచ్చిస్తానని హామీ ఇచ్చిందని ఆర్థిక మంత్రి వివరవరిచారు. ఇట్లుచేయుట వలన కొద్దిరోజు వత్సరాలవరకు రాష్ట్రప్రభుత్వానికి 80లక్షలరూపాయలు నష్టము కలుగునని, కాని రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి దృష్ట్యా ప్రభుత్వము దీని కామోదించి దని ఆయన అన్నారు.

ప్రభుత్వోద్యోగులలో 10శాతము తగ్గించినూ వారు నిరుద్యోగులుగా బయటికి పనిచేయబడరనీ, ఏదో మరొక ఖర్చు వారికి ఉద్యోగమివ్వబడునని మంత్రి హామీఇచ్చారు

1966-68 సంవత్సరము ఆదనపు ఖర్చుకు సప్లిమెంటరీ అంచనాల విషయం చర్చిస్తూ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ మక్దుం మొహియుద్దీన్ ఇటీవల జరిగిన అల్లర్లల్లోలాలలో నిట్ మాబాద్ జిల్లాలో కొన్నిచోట్ల ఇళ్లు తగులబెట్టబడి పాపులలో లూటీలు చేయబడి దాదాపు 8 లక్షల రూపాయలు నష్టం లిగిఉ డవచ్చునని మంత్రి గుర్తుకు తెచ్చారు. ఈ ప్రదేశాలు జాతుకూడా సందర్శించనని ప్రమాదాలకు గురైనవారు చాలామంది బీదవారని వారు మరల గృహనిర్మాణాలు చేసికొనుటకు ప్రభుత్వము ఋణాలివ్వాలని ఆయన అభ్యర్థించారు తెలంగాణా ప్రభుత్వోద్యోగులలో చాలా అసంతృప్తి ప్రబలుతున్నదని ఉద్యోగాలిచ్చుటలో ప్రమోషన్లలో వారికి చాలా అన్యాయము జరుగుతున్నదని వారి అసంతృప్తిని వెంటనే అరికట్టాలని ఆయన మంత్రిని అభ్యర్థించారు. అనినికి విషయమై ప్రభుత్వం ఏలాంటి చర్యలుతీసుకోలేదని ఇది ఒక జాతీయ తత్వముగా పరిణమిస్తున్నదని ఆయన అన్నారు.

లీయస్ టి.వి. కూర్మాచార్యులు తెనుగువారికులకు ఎక్కువ జీతాలివ్వాలని వయస్సుమీరినవారి పించను విషయ లో జాప్యం లేకుండా పరిష్కారము జరగాలని ఆయన అన్నారు.

శ్రీ సదాశివన్ (కమ్యూనిస్టు) బడ్జెట్ పద్దులు సక్రమముగా తయారు చేయబడలేదని ఇది అవసరవస్తువులకు కొరతకలిగిస్తున్నదని కాబట్టి వీటిని చాలా జాగ్రత్తగా తయారుచెయ్యాలని జిల్లా రక్షణ కమిటీ అన్ని పార్టీలకు సంబంధించినవారిని చేర్చుకోవాలని అన్నారు.

మన విజయానికి కీలకం:

సైనిక ఇంజనీరింగు సిగ్నల్సు, సేవాదళాల పాత్ర

న్యూఢిల్లీ, నవంబరు 30

భారత, పాకిస్తాన్ లమధ్య యిటీవల జరిగిన సాయుధపోరాటంలో, భారత సైన్యానికి విజయము చేకూరడానికి యుద్ధరంగంలోని సైనిక సిబ్బందీ వారికి సహాయంగా వెనకవున్నదళాలు ప్రదర్శించిన శౌర్యపరాక్రమాలు, పట్టుదల ప్రధాన కారణం. రంగంలోని సైనికులు ఎంతటి ప్రమాదాలకు గురిఅవుతారో, వారికి సహాయంగా వెనకకట్టు వున్న సైనిక తరతరదళాలు కూడ, అంతటి శ్రమకూ ప్రమాదాలకూ గురికాకతప్పదు సైనిక సేవాదళం యిందులో ప్రముఖపాత్ర వహిస్తున్నది. ఆ దళం యుద్ధరంగంలోని సైనికులకవసరమైన ఆయుధాలను మందుగుండుసామగ్రినీ, ఎప్పటికప్పుడు సరఫరా చేస్తూ వుంటుంది. టాంకులు తుపాకులు అతి సమర్థవంతంగా పనిచేసేట్లు ఎలక్ట్రికల్, ఇంజనీరింగుదళం చూస్తుంది యుద్ధరంగంలోని వారికి వార్తలు ఎప్పటికప్పుడు అందడానికి వారు పంపే అధికారులకు చేరడానికి సిగ్నల్సుదళం తగిన కట్టుబాట్లు చేస్తూ వుంటుంది. ఇటీవలి పోరాటంలో సైనిక సేవాదళానికి చెందిన సిబ్బందీ, రాత్రింబవళ్లు నిరామంతేకుండాపనిచేసి, యుద్ధరంగంలోని సైనికులకు అత్యవసరమైనవన్నీ నిరాఘాటంగా సప్లయి అయ్యేట్లు చేశారు. రంగంలోని సైనికులకు ఆహారకొరతగాని, ఆయుధాల కొరతగాని ఎన్నడూ కలుగనియలేదు. ఎలక్ట్రికల్ ఇంజనీర్లదళ సిబ్బంది రాత్రిళ్లు చెరిపోయిన టాంకులను మరమ్మత్తుచేసి, తెల్లవారేసరికి వాటిని మళ్ళీ సిద్ధముగా వుంచేవారు.

సిగ్నల్సుదళం యుద్ధానికి ముందు, యుద్ధం జరుగుతున్నప్పుడూ, యుద్ధం ముగిసినతర్వాతకూడా పనిచేయాల్సిన అవసరంవుంది సమీపంలోని సైనిక కార్యాలయం నుంచి రంగంలోని సైనికులు ఉత్తర్వులందుకోడానికి సమాచారాన్ని సైనిక కార్యాలయానికి అందచేయడానికి, సిగ్నల్సుదళం పాటుపడుతూవుంటుంది శత్రుచర్యల వల్లగాని, యితర కారణాలవల్లగాని టెలిఫోను లైనులు దెబ్బతింటూ వుటాయి. ఈదళంవారు వాటిని వెంటనే బాగుచేస్తారు అగ్రిగామి ప్రాంతాలలోని సైనికులకు వార్తలు తీసుకువెళ్ళే వార్తాహరులు, ప్రాణాపాయాన్నికూడా లెక్కచేయకుండా తమ విధులను నిర్వహిస్తూ టారు.

జాతీయ తీర్పు వ్యవహారాల సంఘం

న్యూఢిల్లీ, నవంబరు 30

జాతీయతీర్పు వ్యవహారాల సంఘాన్ని ఏర్పాటుచేసే విషయం కేంద్ర ఆలోచనలో ఉన్నట్లు నేడు రాజ్యసభలో కార్మికమంత్రి శ్రీ డి సంజీవయ్య తెలియజేశారు.

జనవరిలోగానే ప్రధాని శ్రీ శాస్త్రి అమెరికా యాత్ర

ఆహారకొరత దృష్ట్యా యాత్ర వాయిదా పడదని ఊహాగానం

కొత్తఢిల్లీ, నవంబరు 30

పార్లమెంటు శీతాకాలపు సమావేశం ముగిసేలోపల భారత ప్రధాని శ్రీ శాస్త్రి వాషింగ్టను వెళుతున్నట్లు ప్రకటించకూడదని శ్రీ యుతులు శాస్త్రి, పాటిల్‌లు నిర్ణయించుకున్నట్లు విజ్ఞవర్గాలద్వారా తెలియవస్తున్నది.

ప్రకటన డిసెంబరులో వెలువడుతుందనీ శ్రీశాస్త్రి జనవరి లోపుగానే అమెరికా వెళుతారనీ, జనవరిలో పార్లమెంటుబడ్జెటు సమావేశం ప్రారంభం కాకపూర్వమే తిరిగివస్తారని భావించబడుతున్నది.

దేశములో ఆహార కొరత, విదేశ మారకద్రవ్యపు కొరతల దృష్ట్యా శ్రీ శాస్త్రి అమెరికా యాత్ర జనవరిలోపలే జరుగుతుందని మంత్రివర్గ సన్నిహితులు అంటున్నారు.

వ్యవసాయంలో పెట్టుబడిని పెంచాలని, భారత పారిశ్రమలలో అమెరికా పెట్టుబడులకు మార్గం సుగమం చేయాలని అధ్యక్షులు జాన్సన్, ప్రధాని శ్రీ శాస్త్రి కోరవచ్చనికూడా విజ్ఞవర్గాల వారు ఊహిస్తున్నారు.

చైనా దాడి చేసే ప్రమాదం లేకపోలేదు

రాజ్యసభలో రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ సూచన

న్యూఢిల్లీ, నవం 30

సరిహద్దుల వెంబడి పూర్తిగా చైనా సేనలు ప్రమాదకర స్థితిని తెచ్చి పెట్టేట్లు కనిపిస్తున్నదనీ పరిస్థితుల్ని ఎదుర్కోడానికి మనసాయుధ దళాలు సంసిద్ధమవుతున్నాయనీ ఈవేళ పార్లమెంటు ఉభయ సభలకూ రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ తెలియ జేశారు.

సరిహద్దుల పొడవునా చైనా సాయుధ దళాలు సమీకరించబడి రహస్యంగా సమాచార సేకరణ జరిపిస్తున్నట్లు తెలియ వస్తున్నదనీ కొన్నాళ్లగిన ఏమ్మట కొంతకాలానికి చైనా దాడికి చైనా వారు పూనుకొనే అవకాశం లేదనే నీలు లేదనీ ఈవేళ రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ వెల్లడించారు. అటువంటి ఉపద్రవాన్ని ఎదుర్కోడానికి అనువుగా మనం సిద్ధపడాల్సి ఉంటుందని కూడా ఆయన అన్నారు.

చైనా సైనికులు మన భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన సంఘటనలందు మన సైనికులు వారిపై ఎదురు కాల్పులు జరుపకుండా చూడాల్సిందిగా ఆదేశాలివ్వబడినట్లు కూడా శ్రీ వై. బి. చ్యవన్ ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

గత రెండు మాసాలుగా సాగుతున్న ఇటువంటి చొరబాటు సంఘటనల్లో ఇరువురు చైనా సైనికులు నిహతులైనట్లు ఆయన ప్రస్తావించి అవసరమైతే మాత్రం ఎంతటి బలప్రయోగానికైనా సిద్ధం కావాల్సిందిగా మన సేనలకు అనుమతి ఇవ్వబడిందన్నారు. నిన్న ఒక చైనా సైనికుని అరెస్టు చేసినట్లు కూడా ఆయన వెల్లడి చారు.

సెప్టెంబరు నుండి నవంబరు వరకు చైనావారి చొరబాటు సంఘటనల వల్ల సెప్టెంబరులో ముగ్గురు పోలీసులు, అక్టోబరులో ఒక భారత సైనికుడు, నవంబరులో ముగ్గురు అస్సాంరైఫిల్స్ వారు చనిపోయినట్లు రక్షణ శాఖ డిప్యూటీ మంత్రి డా॥ డి ఎన్. రాజు ఒక ప్రశ్నకు జవాబుగా తెలియజేశారు.

గడచిన సెప్టెంబరు 15నుండి ఇప్పటివరకూ వాస్తవాధీన రేఖ వెంబడి సరిహద్దులు దాటి చైనాసేనలు 88 సార్లు భారతభూభాగంలోకి చొచ్చుకు వచ్చినట్లు శ్రీ చ్యవన్ తెలియజేస్తూ టిబెట్‌లో భారీ యెత్తున చైనా సేనల సమీకరణ నిజముగా భారత ప్రాదేశిక సమగ్రతకు ఉపద్రవకరమే కావచ్చునన్నారు.

సిక్కిం, నేపాల సరిహద్దులలో చైనా దొరబాట్ల సంఖ్య ఎక్కువవు తున్నందుకు పార్లమెంటు ఉభయ సభల్లోనూ తీవ్రాందోళన వ్యక్తపరుపబడింది ఈ విషయము రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయములోను లోకసభలో కాలచెన్షన్ ప్రతిపాదనలద్వారాను చర్చకు తేబడి ది.

భారతరాయబారి శ్రీ కౌల్, రష్యావిదేశాంగమంత్రి గ్రోమికోల సమావేశం

మాస్కో, నవం 30

రష్యావిదేశాంగమంత్రి గ్రోమికోవును,మాస్కోలోని మన రాయబారి టి. యన్ కౌల్ నిన్న కలుసుకొన్నారు ఉభయులకు ఆసక్తిదాయకమైన పలువిషయాలు ఈ సందర్భంలో ప్రస్తావనకు వచ్చినట్లు పరిశీలకు లంటున్నారు.

ఈసందర్భంలో అధ్యక్షులుఅయూబ్ ప్రధాని శ్రీ లాల్‌బహద్దుర్ శాస్త్రి టాష్కెంట్‌లో సమావేశ మయ్యే విషయంకూడా ప్రస్తావనకు వచ్చినట్లు తెలియవస్తున్నది.

సోవియట్ ప్రధాని కోసిగిన్ మన సువర్ణాయకారి 24వ తేదీన కలుసుకొని, భారతప్రధాని టాష్కెంట్ సమావేశంపై కానీ జాబును వారికి అందజేసినట్లు కూడా తెలియవస్తున్నది.

జాతీయ రక్షణ నిధికి

విరాళం సమర్పించి

దేశరక్షణకు తోడ్పడండి

నిజామాబాద్ జిల్లా టార్జెట్

రూపాయలు 21 లక్షలు

స్థల విరాళం:

శ్రీ వెంకటేశ్వర టింబర్ డిపో

టింబర్ మర్చంట్స్ అండ్ ఫర్నిచర్ సప్లయర్స్

ఫ్లాంగ్ రోడ్ - నిజామాబాద్

జీడిపప్పు, సుగంధ ద్రవ్యాల అభివృద్ధి

మన దేశములో క్రీ. పూ. 500 సంవత్సరాల నుండి ఏలకులు, లవంగాలు, మిరియాలు మొదలైన సుగంధ ద్రవ్యాలను పండిస్తున్నారు. జీడిపప్పును 400 సంవత్సరాల క్రితం పోర్చుగీసు వారు మొట్ట మొదటి సారిగా మన దేశములో ప్రవేశపెట్టారు. ఈనాడు జీడిపప్పు ఉత్పత్తిలో మన దేశానికి ప్రముఖ స్థానం వుంది మిరియాలు ఏలకులు, అల్లంవంటి సుగంధద్రవ్యాల ఉత్పత్తిలో కూడా భారత దేశము ప్రముఖ స్థానం వహించింది. ప్రపంచములో లభించే జీడిపప్పులోను, ఏలకులలోను నూటికి 90 వంతులు మన దేశములో ఉత్పత్తి అవుతూన్నాయి. అదే విధముగా మన దేశములో ఉత్పత్తి అవుతున్న మిరియాలు. అల్లం ప్రపంచ ఉత్పత్తిలో ఎక్కువ భాగము వుంటాయి. పైన పేర్కొనిన నాలుగు దినుసులూ 1964-65 లో మన దేశానికి 40కోట్ల రూపాయల విదేశీమారక ద్రవ్యాన్ని సంపాదించాయి. భారత దేశము నుండి ఎగుమతి అవుతూన్న వ్యవసాయోత్పత్తుల ద్వారా లభించిన మొత్తములో ఇది 16 శాతం.

మనం ఎగుమతి చేస్తున్న సుగంధ ద్రవ్యాలలో మిరియాలు మనకు ఎక్కువగా డాలర్లను సంపాదించి, ఒక ప్రముఖ స్థానాన్ని ఆక్రమించాయి. ఇండోనీసియా, సారవాక్, బ్రోర్నియో వంటి దేశాలలో పండుతూన్న మిరియాలకంటె మన దేశములో పండుతూన్న మిరియాలు మేలురకానికి చెందినవి.

మూడవ ప్రణాళిక ఆఖరయేసరికి మిరియాల పంటను అదనముగా 16,700 ఎకరాల భూమిలో పండించి 80,000 టన్నుల మిరియాలను పండించాలని నిర్ణయించబడింది. మైసూరు, కేరళ, అస్సాం రాష్ట్రాలలో మిరియాల అభివృద్ధి పథకాలు అమలులో వున్నాయి. ఎక్కువగా పంట పండని తీగలను తొలగించి బాగా పంటనుంచే కొమిరియపు తీగలను వేయడానికి కొత్త భూములలో వీటిని నాటడానికి వేళ్ళు పట్టిన మేలురకపు విత్తనపు తీగలను వృద్ధిచేసి సరఫరా చేయడానికి ప్రభుత్వపు నర్సరీలు నెలకొల్పబడినాయి. దీర్ఘకాలిక ఋణాలను మంజూరు చేయడం పథకములో సస్యరక్షణ చర్యలను తీసుకొనడం, రైతులకు వారి వారి పొలాలలో కొత్త స్థలాన్ని కేటాయించి ప్రత్యక్ష ప్రదర్శనలను ఏర్పాటు చేయడం సహకార విక్రయ సంస్థలను ఏర్పాటు చేయడం ఈపథకాల క్రిందికి వస్తాయి.

మూడవ ప్రణాళిక ఆఖరయేసరికి అదనముగా 18 వేల ఎకరాల నేల మిరియాల పంట క్రిందకు వస్తుందని అంచనా వేయబడింది. మన దేశము ఎగుమతి చేస్తూన్న సుగంధ ద్రవ్యాలలో మిరియాల తరువాత ఏలకులు రెండవ స్థానం ఆక్రమిస్తాయి. రెండవ ప్రణాళిక మొదటి సంవత్సరములో కేరళ మైసూరు రాష్ట్రాలలో ఏలకుల అభివృద్ధి ప్రణాళిక చేపట్టబడింది. మూడవ ప్రణాళిక కాలములో కేరళ, మైసూరు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో అదనముగా 11 200 ఎకరాల నేల ఈపంట క్రిందకు తీసుకొనిరాబడింది. తెగుళ్ళకు లోనుకాని మేలురకపు ఏలకి విత్తనాలను రైతులకు సరఫరా చేయడం, సస్యరక్షణ చర్యలను తీసుకొనడం, వ్యవసాయదారులకు ఋణాలను మంజూరు చేయడం ఈ కార్యక్రమములో ముఖ్యమైన విషయాలు. కేరళ, మైసూరు రాష్ట్రాలలో సుమారు 24 లక్షల విత్తనపు మొక్కలను రైతులకు సరఫరా చేశారు. మూడవ ప్రణాళిక ఆఖరుకు అదనముగా 7 వేల ఎకరాల నేల ఏలకుల పంట క్రిందకు తీసుకొనిరాబడింది 2 వందల టన్నుల పంట పండుతుందని అంచనా.

అల్లపు పంటలో భారత దేశానిదే అగ్రస్థానం. సాధారణ మన దేశములో 17 వేల టన్నుల అల్లం పండుతుంది. దీనిలో మూడవవంతు విదేశాలకు ఎగుమతి చేయబడుతుంది. మూడవ ప్రణాళిక కాలంలో అస్సాం, హిమాచల ప్రదేశ్, కేరళ రాష్ట్రాలలో అల్లపు పంట అభివృద్ధికి మూడు పథకాలను అమలుపరచుతున్నారు. అస్సాములో మేలురకపు అల్లాన్ని పండించడానికి 8 వందల ఎకరాల భూమి కేటాయించబడుతుంది. రకోడీ జినీరో, చీనా అనే రెండు రకాల అల్లపు విత్తనాన్ని విరివిగా రైతులకు అందజేస్తారు. ఈ కొత్తరకాలు స్థానికముగా కేరళ పండే రకాలకంటె రెండు మూడు రెట్లు ఎక్కువపంట పండుతాయి.

లవంగాలు, జాజికాయలూ, దాల్చినచెక్క, మద్రాస్, కేరళ రాష్ట్రాలలో పండుతున్నాయి. ఇవి మన అవసరాలకు తగినంతగా పండటం లేదు. అందుచేత వీటిని విదేశాల నుండి దిగుమతి చేసుకొంటూన్నాము. మూడవ ప్రణాళిక కాలములో విస్తృతముగా వీటిని పండించడానికి, మేలురకపు విత్తనాలను సరఫరా చేయడానికి ఏర్పాటు చేయబడింది.

మనకు డాలర్లను సంపాదించే వాణిజ్యపు పంటలలో జీడిపప్పు ముఖ్యమైనది. కేరళ, మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గోవాలలో ఇదివిరివిగా పండించబడుతున్నది రెండవ ప్రణాళిక కాలములో అదనముగా 1,88,500 ఎకరాలలో జీడిమామిడిపంట వేయబడింది. మూడవ ప్రణాళిక కాలంలో ఇంకొక 8 లక్షల ఎకరాల భూమిలో ఈపంటను పండించాలని నిర్ణయించబడింది. ఈ లక్ష్యాన్ని సాధించడానికి మద్రాస్, కేరళ, మైసూర్, మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, అస్సాం, త్రిపుర మరియు అండమాన్, నికోబార్ దీవులలో అనేక అభివృద్ధి పథకాలను అమలులో పెట్టారు. కొన్ని రాష్ట్రాలలోని అటవీ ప్రాంతాలలో కూడా ఈ పంటను పండించాలని నిర్ణయించబడింది. అటవీ ప్రాంతాలు కానిచోట ఈ పంటను విరివిగా పండించడానికి రైతులకు ఋణాల రూపములోను, భూమిని కౌలుకు ఇవ్వడము ద్వారాను, మేలురకపు విత్తనాలను సరఫరా చేయడం ద్వారాను అనేక సదుపాయాలను కలుగజేస్తూన్నారు. ఈ పథకాలు ఎంతో ప్రోత్సాహకరముగా వున్నాయి. వీటి ద్వారా అదనముగా 4,80,000 ఎకరాల నేల సాగులో క్రిందకు వచ్చింది. వీటి ద్వారా మూడవ ప్రణాళిక లక్ష్యాన్ని తప్పక సాధించవచ్చునని ఆశించబడుతూంది. (ఐ.సి.ఎ.ఆర్.)

ముగ్గురు భారత సిపాయిల చంపినందుకు నష్ట పరిహారము ఇవ్వమని డిమాండు

న్యూఢిల్లీ, నవం 29

సెప్టెంబర్ 19 వ తేదీనటాస్కూర్ సమీపంలో చొచ్చుకొని వచ్చి భారతీయుల ప్రాణానికి, ఆస్తికి కలిగించిన నష్టానికి పరిహారం చెల్లించమని భారత ప్రభుత్వం చైనానుకోరింది.

నవంబర్ 26 న చైనా రాయబార కార్యాలయానికి అందచేసిన ఈ నోట్ నేడు వెల్లడిచేయబడినది.

సెప్టెంబర్ 19 న చైనా సైనికులు భారత సరిహద్దులోకి వచ్చి ముగ్గురు భారత జవాన్లను చంపారు.

నిజామాబాద్ జిల్లాపరిషత్తు సమావేశంలో నవంబర్ 27 న రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్ళై ప్రసంగించినప్పటి దృశ్యం.

తిరుపతి, శ్రీశైల క్షేత్రాల్లో యాత్రికుల సదుపాయాలు

శాసన సభలో మంత్రి శ్రీ పి.వి. వివరణ

హైదరాబాదు, నవంబరు 29

శాసన సభలో శ్రీ మారారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు 1964-65లో తిరుపతి తిరుపతిదేవస్థానాలలో యాత్రికులకు చేయబడు సదుపాయాలు వివరీకరించారు.

ధర్మదర్శనం కాలవ్యవధి హెచ్చింపబడిందని ఉదయం 4-30 గంటల నుండి ఉదయం 9 గంటలవరకు మధ్యాహ్నం 12లేక 1గంటనుండి రాత్రి 9 లేక 10 గంటలవరకు ఏర్పాటు చేయబడిందని మంత్రి తెలియజేశారు.

సత్రాలలో క్యాంటీనులు ఎక్కువ చేయబడ్డాయని చవకధరలకు భోజనం పొట్లాలు అచ్చట విక్రయించుటకు ఏర్పాట్లుచేయబడ్డాయని ఆయన తెలిపారు.

యాత్రికులుక్యూలో నిలబడ్డప్పుడు అచ్చట ఎలెక్ట్రిక్ ఫాన్‌లు మంచినీళ్లు సప్లయి ఏర్పాటు చేయబడ్డాయని, తిరుమల ధర్మశాలలో అక్కడక్కడ ఎలెక్ట్రిక్ హీటర్లుఅమర్చబడి ఉచితంగా వేడినీరు సప్లయి చేయబడునని కొండ మీద యాత్రికులకు వసతి ఏర్పాటు చేయుటకు తగునంత నిధ్యాది ఏర్పాటు చేయబడ్డదని మంత్రి వివరించారు.

శ్రీశైలంలో కూడా సాధ్యమైనంతవరకు యాత్రికులకు వసతి ఏర్పాట్లు చేయబడుతున్నవని మహాశివరాత్రి, ఉగాది సమయాలలో యాత్రికుల రద్దీ ఎక్కువయినప్పుడు వెదురుచాపలతో శాశ్వతాలిక పందిళ్లు వేసి వాటిలో దీపాలకు నీటికి సదుపాయములు కలుగజేయబడుతున్నాయని ఆయన అన్నారు.

శివరాత్రి, ఉగాది సమయాలలో దేవస్థానానికవిధేయు బీదయాత్రికుల కొరకు 50గదులు, 4లేక 5వసారాలు కల ఒక పెద్దసత్రాన్ని నిర్మించి వారికి ఉచితంగా వసతి ఏర్పాటు చెయ్యాలని ఆలోచనలు జరుగుతున్నాయని మంత్రి అన్నారు.

కృష్ణానదినుండి నీరు పంపు చేసి వాటిని పడియకట్టి, క్లోరిను కలిపి, శుభ్రపరచి నిల్వచేయబడుతున్నదని, ఈ నీరు వసతి గృహాల్లో అమర్చబడిన కొళాయిలద్వారా యాత్రికులకు సప్లయి చేయబడుతున్నదని ఆయన వివరించారు.

పశ్చాత్భవనాలన్నింటికి విద్యుచ్ఛక్తి సప్లయి ఉన్నది. దేవాలయాలలోను, వాటిచుట్టూ పందిళ్ళలోను తగునంతగా దీపాలు వేయబడ్డాయి.

1965సంవత్సరం శివరాత్రి సమయములో యాత్రికులు పాతాళగంగలో స్నానాలు చేయుట కనుకూలముగా అచ్చట ఫ్లడ్‌లైట్లు అమర్చబడ్డాయని ఆయన అన్నారు.

ఉత్సవసమయాలలో ధరలు పెరుగకుండా అరికట్టుటకయి దేవస్థానంవారు ఒక క్యాంటీను, ఒక కోఆపరేటివ్ స్టోరును యాత్రికుల కొరకు ఏర్పాటు చేశారని శావలినన్ని హోటళ్లు పెట్టుటకు అనుమతివ్వబడ్డదని అన్ని వర్గాల ప్రజలకు వయిచేటు సత్రాల్లో భోజన సదుపాయాలు చేయబడ్డాయని ఆయన అన్నారు.

ధర్మ దర్శనాలు, ఇతర దర్శనాలు అనుకూలముగా ఏర్పాటు చేయబడ్డాయని క్యూ పద్ధతి క్రమంగా ఏర్పాటు చేయబడ్డదనికూడా ఆయన అన్నారు.

దేవస్థానం బస్సులు 10 కర్నూలు, గుంటూరు, ఒంగోలు, తిరుపతి, నంద్యాల మొదలగు స్థలాలకు ప్రయాణము చేస్తాయి. మరియొక బస్సు దేవస్థానం నుండి జ్యామ్‌సైట్‌కు యాత్రికులు పాతాళ గంగలో స్నానమాచరించు నిమిత్తం ఏర్పాటు చేయబడింది. ఇవిగాక మరికొన్ని బస్సులు అనంతపూర్, కడప, విజయవాడకు నేరుగా ప్రయాణముచేయుటకనుకూలముగా ఏర్పాటు చెయ్యాలని ఆలోచనలు జరుగుతున్నాయని మంత్రి అన్నారు.

సరుకులను బంగీ కట్టె పద్ధతులు

న్యూఢిల్లీలో డిసెంబరు 2 నుంచి 6 వరకూ ప్రదర్శనం

న్యూఢిల్లీ, నవం 30

విదేశాలకు ఎగుమతయ్యే సరుకులను బంగీకట్టే పద్ధతులను వివరించే ప్రదర్శనము న్యూఢిల్లీలో డిసెంబరు 2వ తేదీనుంచి 6వ తేదీవరకూ జరుగుతుంది. ఎగుమతులను పెంపొందించడములో బంగీలుకట్టే పరిశ్రమ ప్రాముఖ్యాన్ని గురించి, శాస్త్రీయ పద్ధతుల్లో బంగీలు కట్టేందుకు దేశంలోగల అవకాశాలను గురించి, ఆయా ప్రత్యేక సంస్థలను గురించి సమాచారం అందచేయడమే యీ ప్రదర్శనం ఉద్దేశ్యం.

దేశంలో ఇట్టి ప్రదర్శనం ఏర్పాటు చేయబడడం యిదే ప్రథమం. వ్యాపార ప్రదర్శనల భారతీయ సమితి ఆధ్వర్యములో దీని నిర్వహించబడుతున్న ఈ ప్రదర్శనం తరువాత కలకత్తా, బొంబాయి, మద్రాసులలోకూడ ఏర్పాటు చేయబడుతుంది.

ఆంధ్రప్రదేశ్ రేషనింగ్ (ముందు చర్యల) ఉత్తర్వు

హైదరాబాదు, నవంబరు 30

1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ రేషనింగ్ (ముందు చర్యల) ఉత్తర్వులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ గజెటులో ప్రభుత్వము ప్రకటించిన తేదీ నుండి రాష్ట్రములో పుట్టర్వుచేసిన ఆయా ప్రాంతాలలో ఆయా తేదీలనుండి ఇది అమలులోనికి వస్తుంది.

ఈ ఉత్తర్వు ప్రకారం ఆహార ధాన్యాలరేషనింగు ప్రవేశపెట్టడానికి ముందు తీసుకోవలసిన చర్యల నిమిత్తం రేషనింగుడైరెక్టరు ఏవ్యక్తి కయినా ఏ ప్రాంతంలోనయినా యీ అధికారాలను అప్పగించవచ్చు-ఎవివరాలను సేకరించుకోవడములో సహాయకారిగా ఉండడానికి ఏవిధమైన గుర్తులనుగాని అడగరాలనుగాని ఆ ప్రాంతంలో ఎక్కడైనా వాయిదానికి లేదా అతికించడానికి, వి) ఆహార పదార్థాల రేషనింగుకు అవసరమైన సమాచారం, లెక్కలను సంపాదించడానికి-వీరి నియామకం ఉద్దేశించబడుతుంది.

ఈ విధంగా నియమింపబడిన వ్యక్తులు తమకు యీ చర్యలలో సహాయకారులుగా ఉండడానికి వాతపూర్వకమైన ఉత్తర్వులద్వారా ఏవ్యక్తి నయినా లేదా వ్యక్తులనయినా నియమించుకోవచ్చు.

(పేజీ 1 వ కాలం చూడుడు)

సిలోన్ వారసత్వంలేని రెండువేల మందికి జాతీయతా సర్టిఫికెట్లు

కొలంబో, నవంబరు 30

భారతీయ వారసత్వంగల సిలోన్ లేని రెండువేలమందికి 1934 సిలోన్-ఇండియా ఒప్పందం క్రింద ఇక్కడి భారత హైకమీషన్ నేషనాలిటీ సర్టిఫికెట్లు ఇచ్చింది. ఇంకా ఈ ఒప్పందము లాంఛనముగా అమలులోనికి రాకున్నా ముందుగానే ఇండియన్ హైకమిషన్ ఈచర్య తీసుకొన్నది.

జులై నెలలో ఖనిజాల ఉత్పత్తి

న్యూఢిల్లీ, నవం 30

ఈయేడు మొదటి ఏడునెలలలోనూ దేశంలో ఉత్పత్తయిన ఖనిజాల మొత్తం విలువ నూటికి 11 వంతులు పెరిగినట్లు భారతగనులశాఖ తయారు చేసిన అంచనాలబట్టి తెలుస్తున్నది,

ఈయేడు జులై ఆఖరి వరకు దేశములో ఉత్పత్తయిన ఖనిజాల మొత్తం విలువ 137 కోట్ల 60 లక్షల రూపాయలుకాగా, గత సంవత్సరం ఇదేకాలములో ఉత్పత్తిఅయిన ఖనిజాల మొత్తం విలువ 124 కోట్ల 20 లక్షల రూపాయలుంది. పెట్రోలియం, అంతర్ముఖం కాని ఖనిజాలూ, 948ఆణు శక్తి చట్టం క్రింద నిర్ణీత వస్తువులుగా ప్రకటించబడిన ఖనిజాలూ, వీటివిలువ దీనిలో చేర్చబడలేదు.

జులై నెలలో ఈ దేశంలో, గోవా తప్ప మిగతా ప్రాంతాలలో, మొత్తం 19 కోట్ల 10 లక్షల రూపాయలు ఖరీదుచేసే ఖనిజాలు ఉత్పత్తికాగా, అంతకు ముందు నెలలో 20 కోట్ల 60 లక్షలరూపాయలు విలువచేసేఖనిజాలు ఉత్పత్తయ్యాయి. దీనినిబట్టి జులై నెలలో ఉత్పత్తి నూటికి 77 వంతులు తగ్గినట్లు కనిపిస్తున్నది లవణంఉత్పత్తి తగ్గటమే ఈ తగ్గుదలకు కారణం.....

దేవరకొండలో జీతాలపట్టీల పొదుపు

దేవరకొండ, నవం 30

దేవరకొండ తహసీల్ కార్యాలయములోని ఉద్యోగులు 50 మంది ప్రతినెలా 475 రూపాయలు చందాలు వేసికొని జీతాలపట్టీ పొదుపు పథకాన్ని జరుపుతున్నారు.

దేవరకొండ బాలికా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు 15గురు చేరి మరియొక పథకాన్ని జరుపుతున్నారు.

40మంది వర్తకులుచేరి 500రూపాయలు చందాలు వేసికొని వారొక పథకాన్ని నడిపిస్తున్నారు.

వల్గొండజిల్లా నగరంబ్లాక్ నూతన కళా మహిళామండలివారు రక్షణనిధికి 107.85 రూపాయలు విరాళమిచ్చారు.

తూర్పు పాకిస్తాన్‌లో అధిక మరణాలు

ప్రభుత్వం ఉదాసీనత వహిస్తున్నందుకు బెంగాలీ పత్రిక తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 30

తూర్పు పాకిస్తాన్‌లో యేటేటా చాలామంది ప్రజలు కలరా, మలేరియా వ్యాధులవలన మరణిస్తున్నట్టు అధికార అంచనాలబట్టి తెలుస్తున్నది. భయంకరమైన ఈ వ్యాధులవలన అరికట్టటానికి తగిన వైద్యసౌకర్యాలు కలిగించనందుకు తీవ్రంగా విమర్శిస్తూ, ఢాకాలోని "సంగాబద్" అన్న ప్రముఖ దిన పత్రిక, భారతదేశంతో సహా చాలా దేశాలు జాతీయ మలేరియా నివారణ కార్యక్రమాలవంటి పెద్దపెద్ద పథకాలు అమలుపరుస్తుండగా తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితి బాగుచేయటానికి ఏవిధమైన చొరవుకానీ, ఎటువంటి చర్యలుకానీ తీసుకోలేదని నిందించింది.

తూర్పు పాకిస్తాన్ రాష్ట్రములో ఏటేటా సుమారు 50లక్షల మందికి ఈ వ్యాధివస్తున్నదని, వీరిలో సుమారు 40వేలమంది మరణిస్తున్నారనీ ఈపత్రిక వ్రాసింది.

ప్రతియేడూ కలరా వలన కూడా వేలాది ప్రజలు మరణిస్తున్నారనీ చెపుతూ ఈ పత్రిక, ఇందుకు ఉదాహరణగా ఆరోగ్య సర్వీసుల డైరెక్టరు అందచేసిన సమాచారాన్ని సూచించింది, ఈ డైరెక్టరు కార్యాలయము అందచేసిన సమాచారం బట్టి, తూర్పు పాకిస్తాన్‌లో ఒక్క 1957-58లోనే కలరావలన 40 నుంచి 50 వేలమంది ప్రజలు మరణించినట్లు తెలుస్తున్నది.

శ్రీ మధులిమాయె ప్రవర్తన

లోకసభ ప్రివిలేజెస్ కమిటీకి నివేదన

న్యూఢిల్లీ, నవం 30

పార్లమెంటులోని ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ మధులిమాయె ఇటీవల ఒక వ్యాసంలో లోకసభస్పీకరుకు దురుద్దేశాలు ఆపాదిస్తూ దరఖాస్తు పెట్టుకున్నందున ఆతడు సభ హక్కులను భంగపరచినట్లయిందా లేక సభాధిక్కరణ కాగలదా అనే విషయం లోకసభ ప్రివిలేజెస్ కమిటీ శ్రీ మధులిమాయె కేసు నివేదింపబడింది.

స్పీకర్‌ను ధిక్కరిస్తున్నట్లు స్పీకర్ పేర్కొన్న నిమ్నట పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి ప్రతిపాదనపై శ్రీ లిమాయెను రెండు వారాలపాటు సస్పెండుచేస్తూ ఏప్రిల్ 8న లోకసభ తీర్మానించి ఉంది. ఇందుపై శ్రీ లిమాయె కోర్టులో పిటిషన్ పెట్టుకున్నారు.

ములుగ్ బ్లాకులో దళపతుల, ఉపదళపతుల శిక్షణ కేంద్రం

వరంగల్, నవం 30

ములుగ్ బ్లాకులో దళపతుల, ఉపదళపతుల శిక్షణ కేంద్రమొకటి నిర్వహింపబడి ఇందులో బ్లాకులోని వివిధ పంచాయతీనుండి వచ్చిన 44గురు దళపతులు, ఉపదళపతులు శిక్షణ పొందారు.

జిల్లాపరిషత్తు ఛైర్మన్ శ్రీ పి. ధర్మారెడ్డి, ఈకేంద్రాన్ని ప్రారంభోత్సవం జరిపారు. జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎ. హాలీం కేంద్రాన్ని సందర్శించి శిక్షకులుచూపు ఉత్సాహాన్ని చూచి చాల సంతోషించారు.

ములుగ్ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ విచ్చయ్యరెడ్డి, బ్లాక్ నిబ్బందిసహాయంతో గ్రామీణ స్వచ్ఛందసేవా దళంలో అనేక యువకులను చేర్పించుటకు తగు కృషిచేస్తున్నారు.

.....

కుటుంబ నియంత్రణ బ్యూరో

స్థాపనకు శ్రీమతి రామచంద్రన్ సలహా

హైదరాబాద్, నవం 29

కేంద్ర విద్యాశాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి సౌందరం రామచంద్రన్ నేడిక్కడ కుటుంబనియంత్రణ, కుటుంబ నియంత్రణ శిక్షణ కార్యక్రమాల గురించి హైదరాబాదు మేయర్, డిప్యూటీ మేయర్ రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులతో చర్చలు జరిపారు. స్థానిక సంస్థలు పై కార్యక్రమాలను విజయవంతముగా అమలుచేయగలవని వారు చెప్పారు.

కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ బి. ముఖర్జీ ఈ చర్చలకు హాజరయినారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని అమలుపర్చేందుకు శిక్షణ పొందిన వైద్యశాఖ వ్యక్తులలోటువల్ల హైదరాబాద్ పురపాలక సంఘం ఒక కుటుంబ నియంత్రణ బ్యూరోను నెలకొల్పితే కేంద్రం సంపూర్ణ ఆర్థిక సహాయాన్ని అందజేయగలదని శ్రీమతి రామచంద్రన్ సలహా ఇచ్చారు.

గాంధీగ్రామంలో ఆంధ్రప్రదేశ్ నుండి ఎన్నుకోబడిన డాక్టర్లకు, కార్యకర్తలకు కుటుంబ నియంత్రణ శిక్షణ ఇవ్వడానికి వారు అంగీకరించారు.





కాకినాడలో మత్స్య పరిశ్రమ శాఖ బోట్ల నిర్మాణ కేంద్రం వారు నిర్మించిన ఒక టన్ బోటు.

మన మాతృదేశం కోసం పోరాడుతున్న యోధులను జూచి మనం గర్విస్తున్నాం; నిజంగా గర్విస్తున్నాం. వాళ్లు మన స్వాతంత్ర్యాన్ని, మన గౌరవ మర్యాదలని, మన విలువలని, మన ప్రాణాలని కాపాడారు. బలవంతుడయిన శత్రువును వెనుకకు నెట్టి అల్లంత దూరంలో ఉంచారు. ఈ విధంగా చేస్తున్నప్పుడు చాలామంది తమ ప్రాణాలనే కోల్పోయారు. ఇంకా అనేకమంది క్షతగాత్రులయారు. అవును. మన యోధులు వారి కర్తవ్యాన్ని, ధర్మాన్ని నిర్వహిస్తున్నారు. మనం పూర్వం ఎప్పుడూ పనిచేయనివిధంగా కష్టపడి పనిచేసి, వారికి ఇంకా బలాన్ని చేకూరుద్దాము.

భారతదేశం ఒక్కటే
భారత జాతి ఒక్కటే

కాశీ విద్యార్థుల ఆందోళన విరమణ

విశ్వవిద్యాలయం బిల్లు పరిశీలన వాయిదా పాక్షిక విజయంగా గుర్తింపు

వారణాసి, నవం 29

కాశీ హిందూ విశ్వవిద్యాలయం పేరునుండి "హిందూ" పదాన్ని తొలగించేందుకు పార్లమెంటులో సవరణ బిల్లు ఆమోదింపబడనున్నందుకు నిరసనగా గత 12 దినాలుగా కాశీ విశ్వవిద్యాలయం విద్యార్థులు సాగిస్తున్న సమ్మె ఆందోళన నేడు విరమించబడింది.

ఈబిల్లు పరిశీలనను శాశ్వతంగా లేకుండా వాయిదావేస్తూ లోకసభలో నిర్ణయం కైకొనబడినవిషయం పాఠకులకు తెలిసినదే. కాగా ఈ నిర్ణయం విద్యార్థుల ఆందోళనకు అనుగుణమైనపాక్షిక విజయంగా భావించబడి విద్యార్థులు నేటినుండి ఆందోళనను విరమించారు. క్రమపద్ధతి ప్రకారం పాత యూనియనును పునరుద్ధరించే విషయమై సానుభూతితో ఆలోచించేందుకు వైస్ ఛాన్సలర్ శ్రీ ఎన్. హెచ్. భగవతి విద్యార్థులకు హామీ ఇచ్చినట్లు కూడా తెలుస్తున్నది.

నేపాల్ రాజు మహేంద్రకు గౌరవ బిరుదప్రదానం చేస్తున్న సందర్భంగా నేడు రేపు కాశీ విశ్వవిద్యాలయానికి సెలవులు ప్రకటించారు కనుక విద్యార్థులు డిసెంబరు 1 నుండి తరగతులకు హాజరవుతారు. రేపు జరిగే ప్రత్యేక స్నాతకోత్సవానికి విద్యార్థులుహాజరై నేపాల్ రాజుకు స్వాగతం ఇచ్చేందుకు కూడా నేడు నిర్ణయించారు.

(8 వ పేజీ 6 వ కాలం తరువాయి)

సమాచార సేకరణలో అధికారాలు

ఆహారపదార్థాల రేషనింగుకు అవసరమునకొన్న ఏసమాచారాన్నైనా, లెక్కలనైనా రాబట్టవలసిన అవసరం ఉన్నట్లు భావించినట్లయితే ఏవ్యక్తినయినా విచారణాధికారి ప్రశ్నలనయినా వేయవచ్చు.

విచారణాధికారి అడిగిన ప్రశ్నలకు పై పబ్లిక్ స్థలాలలో పేర్కొనబడిన ప్రతివ్యక్తి తనకు తెలిసినంతవరకు ప్రశ్నలకు సమాధానాన్ని బాధ్యతపూర్వకంగా ఇచ్చి అడుగున తన సంతకము చెయ్యాలి. ఏవ్యక్తికైనా వాయలేని సందర్భంలో అతనిబదులు అతను ఇచ్చే జవాబులను విచారణాధికారే వ్రాయగా అడుగున అతడు సంతకం చేయడంగాని, వ్రేలి ముద్ర వేయడముగాని చెయ్యాలి.

ఆవరణల్లోకి అడుగు పెట్టడానికి అనుమతి:- ఈ ఉత్తర్వులు ఏ మేరకు విషయమై అవసరమైనట్లయితే విచారణాధికారిని లేదా లెక్కించే అధికారిని తమతమ ఆవరణలోనికి అడుగు పెట్టడానికి ప్రతివ్యక్తి అంగీకరించాలి. అలే ఆ అవరణకు సంబంధించిన వ్యక్తి యొక్క సాంఘిక, మతసాంప్రదాయాలకు ఆ విచారణాధికారి పాధాన్యత ఇవ్వవలసిఉంటుంది.

గుర్తులచెరిపివేతనిషిద్ధం: పై ఉత్తర్వు కింద లెక్కించే అధికారి లేదా విచారణాధికారి ఆయా ఆవరణలో అతికించిన లేదా ప్రదర్శన ఏవిధమైన గుర్తులను, అక్షరాలను లేదాఅంకెలను గాని ఏవ్యక్తైనా తొలగించడం లేదా మార్చడం లేదా నష్టపరచడం చేయరాదు.

ఈ ఉత్తర్వుకింద విచారణాధికారికి సంక్రమించిన అధికారాలను లేదా విధులను నిర్వర్తించే సందర్భములో వాటి నిర్వహణలో ఏవ్యక్తి ఆటంకము కలిగించరాదు.

తప్పుడు సమాచారం:- ఈ ఉత్తర్వు ప్రకారము నిర్వహించే ఏసమాచార సేకరణలోనూ ఏవిచారణాధికారి కూడా తెలిసివుండి తప్పుడు సమాచారాన్ని రికార్డుచేయరాదు.

దొనకల్ గ్రామవాసులచే బంగారంబాండ్ల పెట్టుబడి

నిజామాబాద్, నవం 30

దొనకల్ నిజామాబాదు జిల్లాలో 1800 జనాభాగల కుగ్రామమైనప్పటికి రక్షణనిధికి 100తులాల బంగారం బాండ్ల పెట్టుబడిపెట్టి ఒక ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకొన్నది. దీనిని బట్టిచూడ ఈగ్రామములోని ప్రతివ్యక్తి ఒక గ్రామము బంగారాన్ని పెట్టుబడి పెట్టాడు.

జిల్లాకలెక్టరు శ్రీ యం. యస్. వీరరాఘవన్ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తుండగా వీరు ఈవిరాళాన్నందజేశారు. ఈగ్రామములో దేశపిత మహాత్మాగాంధీ లోమ్మనొకదాని నికూడా వీరు జిల్లాపరిషత్తు ఛయిర్మను శ్రీ రాజారెడ్డిచే ఆవిష్కరింపచేయించారు.

విద్యుచ్ఛక్తి సౌకర్యం

హైదరాబాదు, నవంబరు 30

ఖమ్మం జిల్లా, బూర్గుంపాడు తాలూకా, యాపాంలైన గ్రామంలో వ్యవసాయ, పారిశ్రామిక, గృహావసరాల నిమిత్తమున్నూ. విద్యుదీపాల నిమిత్తమున్నూ రూ 97,450ల ఖర్చుతో విద్యుచ్ఛక్తిసౌకర్యాన్ని కలిగించే ప్రతిపాదనకు విద్యుచ్ఛక్తిబోర్డు చీఫ్ ఇంజినీర్ అంగీకరించారు.



హైదరాబాద్-ఎ

గురువారం డిసెంబర్ 2

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వార్తాప్రసారము వివరణ 6-40 అం-వా. 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా 7-15 ప్రాంతీయ, 7-30 ఎ. మృణాళిని 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 సంకీర్తనం, 8-30 విజయవాడ వలె, 11-45 మాధ్యమికపాఠ శాలలకు,

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం 1-00 స్త్రీలకు (ఉర్దూ), 1-30అం-వా, 1-40 హిం-వా 1-50 తె-వా, 2-00 సుగమసంగీత: 2-10 ఉ-వా, 2-20 మ్యూజిక్ కటూన్.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 గ్రామలక్ష్మి, 5-50బాలవిహార్, 6-00 అంవా. 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుశాంతం, 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె-వా, 7-15 దీక్ష, ధరలు, 7-30 చతురంగం. 7-45 రాగం, తానం, పల్లవి, 8-30 రేడియో న్యూస్ రీలే, 8-45 విరామసంగీతం, 8-50 పార్లమెంటులో నేడు, 8-55 టాపిక్ ఫర్ టుడే 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 సింగరేణి బొగ్గుగనులు రూపకం, 10-10కవిసమ్మేళనం: నిజాం, 10-30 అం-వా, 10-35 వార్తా సమాప్తి.

హైదరాబాదు-బి

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 రాజ్యలక్ష్మీనరసింహన్, 1-30 హైదరాబాదు ఎ వలె, 2-00గానసుధ

60.12 మీ. (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎవలె, 8-30 సుమధుర సంగీతం, 8-50 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఫోకస్ 9-30 హైదరాబాదు ఎవలె, 10-00 రాజ్యలక్ష్మి. నరసింహన్ 10-30 హైదరాబాదు ఎ వలె 10-35 వార్తా సమాప్తి.

హైదరాబాద్-సి

245.9 మీ (1220 కిలోసై)

(వివిధ భారతి)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వార్తా విశేషాలు 6-40 అం-వా, 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 పాంజలి. 7-30 సంగీత శిక్షణ, 7-45 తుదర నాగరాజు 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 తె. రంగయ్య: నాదస్వరం,

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-05 గానసుధ 12-15 వార్తలు - వ్యాఖ్యలు, 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 కె.రంగయ్య నాధస్వరం, 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా,

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 గ్రామలక్ష్మి, 6-00 అం-వా. 6-05 పద్యపఠనము, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుశాంతం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు వలె, 7-30 చతురంగం రూపకం, 7-45 రాగం, తానం, పల్లవి: ఎస్ సి.వి. జగన్నాథాచార్యులు, 8-30 రేడియోన్యూస్ రీలే, 8-45 వాద్య సంగీతం: 8-50 పార్లమెంటులోనేడు, 8-55 టాపిక్ ఫర్ టుడే 9-00 అం-వా, 9-15 ఫోకస్ 9-25 విరామ సంగీతము, 9-30 సింగరేణి బొగ్గుగనులు డాక్యుమెంటరీ రూపకం (తెలుగు), 10-00 సంగీత రూపకములనుండి పాటలు ప్రతీకారం, 10-15 సుబ్బరామదీక్షితర్, నందాశివరావు కృతులు: బి. రామకృష్ణశాస్త్రి, 10-30 అం-వా 10-35 వార్తా సమాప్తి.

వచ్చేనెలలో బెంగుళూరులో ప్రమాణాల సంస్థ మహాసభ

న్యూఢిల్లీ, నవం 30

రక్షణ అవసరాలు, ఎగుమతులు పెంపొందించటం, గృహనిర్మాణానికి అవసరమైన వస్తువుల కొరత, విదేశాల సహకారం, వస్తువుల ఉత్పత్తి ఖర్చు తగ్గించటము, ఆహారపదార్థాల సప్లయిలు, దేశ ఆర్థిక జీవితంతో సంబంధమున్న ఇటువంటి ప్రధాన సమస్యలను పరిష్కరించటానికాను, వివిధ వస్తువుల నాణ్యాలకు ప్రమాణాలను నిర్ణయించవలసిన ఆవశ్యకతనుగురించి

నిజామాబాదు జిల్లా డిచ్‌పల్లిలో నవంబర్ 27న విక్టరీ లెవసీ ఆనువతిలో గవర్నర్ శ్రీపట్టంతానుపిళ్లై ప్రసంగించారు.

షేకబ్దుల్లాపై ఖర్చు మద్రాసు భరించ లేకపోతున్నదట

కేంద్రంలో ఆతని విడుదలకై మంతనాలు

న్యూఢిల్లీ, నవం 30

కేంద్రప్రభుత్వము షేక్ అబ్దుల్లాను విడుదలచేసే విషయం పునరాలోచిస్తున్నట్లు అనుకుంటున్నారు.

షేక్ అబ్దుల్లా విడుదల విషయమై కేంద్ర ప్రభుత్వాధికారులు ప్రధానితో ముచ్చటించినప్పుడు ఆయన హోంశాఖామంత్రి శ్రీ జి. ఎల్. నందా అభిప్రాయము తెలిసి కోవాలని సూచించారట.

షేక్ అబ్దుల్లా భద్రత ఏర్పాట్లవల్ల మద్రాసు ప్రభుత్వానికి ఖర్చు ఎక్కువౌతున్నదనీ ఈఖర్చును కేంద్రం భరించని యెడల ఆతనిని కొడైకెనాల్ నుండి మరిదేనైనా రాష్ట్రానికి మార్పించిన బాగుండునని మద్రాసు ప్రభుత్వం కేంద్రానికి తెలిపినట్లు అవగతమవుతున్నది.

షేక్ అబ్దుల్లాను విడుదలచేయుటకు జనసంఘ్ ఆర్. యస్. యస్ పక్షాలు తీవ్ర ప్రతికూల్యం కనబరచవచ్చునని ప్రధాని భావిస్తున్నారు. స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి మరికొందరు ప్రభుత్వోద్యోగులు షేక్అబ్దుల్లాను విడుదల చెయ్యాలని కోరుతున్నారట. కాని ఆతనిని విడుదలచేసిన యెడల దేశములో ఎట్టి అలజడి రేకెత్తుతో జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసికోవాలని ప్రధాని కృతనిశ్చయులైనట్లు తెలుస్తున్నది. (యు. పి. ఎస్.)

ఆంధ్రప్రదేశ్ నిర్మాణ కార్యకర్తల సమావేశం

మహబూబ్‌నగర్, నవం 30

ఈమధ్య కొన్ని మాసములనుండి మహబూబునగరంజిల్లా సర్వోదయ మండలి అధ్యక్ష కార్యదర్శుల నియంత్రణములో సంకల్పగామదానభూదాన్ కార్యక్రమమంటు ఒక సుడిగాలి బయలుదేరి జిల్లాలో సర్వోదయము పేరుతో కొందరు కలుషిత వాతావరణము కల్పింపబడుచున్నట్లు తెలిసింది. ఈసుడిగాలి సర్వోదయ కార్యక్రమ సందర్భంగా డిశంబరు మాసములో ఆంధ్రప్రదేశ్ నిర్మాణ కార్యకర్తల సమావేశము మహబూబునగరంలో జరుగుచున్నట్లు తెలిసినది. ఈసమావేశానికి శ్రీ జయప్రకాశ్ నారాయణ వచ్చుచున్నారని కూడా తెలిసినది. ఈకార్యక్రమ నిర్వహణకై ఈదిగువ ప్రముఖులతో ఒక ఆహ్వానసంఘం ఏర్పాటు చేయబడినది. స్థానికమున్సిపల్ చేర్‌మన్ శ్రీయస్. రంగయ్య అధ్యక్షులు, గుర్జా విశ్వనాథం కొత్త కేశవులు(ఎం.ఎల్.ఏ.)లు ఉపాధ్యక్షులు, యస్. చంద్రయ్య, అబ్దుల్ ఖయ్యూం కార్యదర్శులు. ఏర్పాట్ల నిమిత్తం రు. 2500 విరాళాల రూపములో వసూలు చేయుటకు నిర్ణయించారని తెలిసినది.

గిరోదక్యాను సిద్ధాంతం, జీవోత్పత్తి శాస్త్రపు మూలసూత్రాలను కాదనడం లేదని నిపుణులఅభిప్రాయం. ఎకడమీషియను ఇవాన్ ప్మాల్ గౌతెను ఇలా అన్నారు; నాకు తెలిసినంతవరకు, స్త్రీపురుషుల మధ్యనున్న పరస్పర సంబంధాన్ని గురించి అర్థం చేసుకోడానికి జరిగిన మొదటి ప్రయత్నమిది. అది విజయవంతమైందని నేను భావిస్తున్నాను.

వ్యాధులను నయంచేసే "నస్యం"

రోగులకు మందుల నివ్వడంలో అనేక పద్ధతులున్నాయి. మాతలు, ద్రావణాలు, ఇంజెక్షన్లు మొదలైనవి. ముక్కుతో లోపలికి పీల్చడం ద్వారా రోగులకు మందుల నిచ్చేది కొత్తపద్ధతి. ఈపద్ధతిద్వారా మందు ధూళిరూపంలో పూపిరి తిత్తులలోకి ప్రవేశించి తద్వారా త్వరగా రక్తంలోకి వెడుతుంది.

ఈపద్ధతిలో రోగికి మందు నివ్వడం, మాస్కోలోని కోర్సకోవు వైద్యశాలలో ఇటీవల పరిపూర్ణం గావించబడింది. జీవశాస్త్ర రీత్యా మనం పిల్చే గాలిలో ఋణవిద్యుత్ పూరిత ప్రాణవాయువు అణువులు ఎక్కువగా వుంటే ఆరోగ్యానికి మంచిది. అందుచేత రోగులకిచ్చే మందులు కూడా విద్యుత్పూరిత అణువుల రూపంలో ఇవ్వవచ్చునని అవైద్యశాలలోని వైద్యులు నిర్ణయించారు. వారు జరిపిన ప్రాథమిక ప్రయోగాలు, ఆశించినదానికంటె మంచి ఫలితాలనిచ్చాయి. అలాంటి ధూళి మందులు, ప్రత్యేకించి రక్తపుపోటుతోనూ, ఉబ్బసంతోనూ, కీళ్ళనొప్పులతోనూ, రక్తనాళాలు బిరుసెక్కడమనే వ్యాధితోనూ బాధపడేవారికి చాలా లాభకరంగా కనిపించాయి. వ్యాధినిరోధక ఔషధ ప్రక్రియలలో కూడా యీమాదిరి విద్యుత్పూరిత ఔషధ అణువులను పీల్చడమనేది ఉపయోగింపబడుతోంది.

సాలెపురుగు విషానికి విరుగుడు

సోవియటు వైద్యశాస్త్ర నిపుణులు "కారాకుర్టు" అనే నల్లని సాలెపురుగు విషానికి విరుగుడు మందును కనిపెట్టారు.

కాగ్రిచుపాములాగనే, పాచ్యదేశాలలో యీనల్లని సాలెపురుగు ఎక్కువగా వుంటుంది. కాగ్రిచుపాము కాటు ఎంతప్రమాదకరమో దీనికాటు కూడా అంతే ప్రమాదకరం. దీని విషానికి విరుగుడు మందుయ కనిపెట్టడంతోసంసోవియటు శాస్త్ర నిపుణులు చాలా సంవత్సరాలుగా కృషిచేస్తున్నారు. ఇప్పుడది ఫలించింది. కాష్కెంటులోని వాక్సిన్స్ ఇండ్ సీరమ్స్ సంస్థవారు దానిని తయారుచేస్తున్నారు.

విదేశాలకు కూడా యీమందు ఎగుమతి చేయబడుతుంది.

మానవుడూ, మహీధరాలూ

సముద్ర మట్టానికి 150 మీటర్ల నుండి 3000 మీటర్ల ఎత్తువరకూగల పర్వతాలలో నివసించే మనుషుల శరీరాలు ఎలాపనిచేస్తాయి అనే విషయాన్ని తెలుసుకోడానికి సోవియట్ శాస్త్రజ్ఞులు ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నారు. ఈవిషయములో ఇతర దేశాలలో జరిగిన పరిశీలనలు ప్రధానముగా 400మీటర్ల ఎత్తున నివసించేమనుష్యులనుగురించేజరిగాయి.

పర్వత జీవితానికి అలవాటుపడంలో మానవునికున్న శక్తిసామర్థ్యాలను గురించి ఇంతవరకుమనకు తెలియని కొత్తవిషయాలు త్వరలోనే తెలుస్తాయని కీర్ఘీజియా వైద్యశాస్త్రజ్ఞులు విశ్వసిస్తున్నారు. ఇంతవరకు జరిపిన పరిశీలనలనుబట్టే పర్వతారోహకుల ఆరోగ్యానికీ పనికీ సంబంధించిన నియమాలను చెప్పగల్గుతున్నారు. వారికి సంభవించే చాలా వ్యాధులు లక్షణాలనూ, వాటికి చికిత్సలను నిర్ణయించగల్గుతున్నారు.

పాలలో ఎంత వెన్న వున్నదీ తెలిపే సాధనం

పాలల్లో ఎంత వెన్న వున్నదీ

విజ్ఞాన విశేషాలు

స్త్రీ, పురుష భేదం నిర్వహించే పాత్ర

జీవ పరిణామక్రమంలో స్త్రీ, పురుషులు నిర్వహించే పాత్రను గురించి మాస్కో జీవశాస్త్రజ్ఞులైన వైగెన్ గిరోదక్యాను ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తున్నారు. పరిణామాత్మకమైన మార్పులు మొట్టమొదట పురుషునిపై తమ ప్రభావాన్ని చూపుతాయని, ఆ తరువాత అవి స్త్రీకి అల్పుతాయని ఆయన విశ్వసిస్తున్నారు.

పునరుత్పత్తి క్రమంలో రెండు వ్యతిరేక ధోరణు లుండితీరాలి. ఒకటి పారంపర్య లక్షణము. రెండవది మారేగుణము.

సంతాన సంఖ్యకూ, ఆ సంతానంలో తల్లిదండ్రుల లక్షణాలను భద్రపరచడానికి స్త్రీలు బాధ్యురాండ్రవుతారు. పురుషులు నిర్వహించే పాత్ర వేరు. తమ జాతి యొక్క పరిణామాన్ని వారు నడుపుతారు.

అయితే, ఇది ఎలా జరుగుతోంది? జీవశాస్త్రరీత్యా బలహీనులైన పురుషులు సాధారణంగా, అననుకూలమైన పరిసర ప్రభావాలకు మొట్టమొదట గురి అవుతారు. మొక్కల విషయంలోనూ జంతువుల విషయంలోనూకూడా అంతే. స్థితి వివరణ లెక్కలను బట్టిచూస్తే అననుకూలమైన వాతావరణ పరిస్థితులలో విషప్రభావాలవల్ల మొదట పురుషులే నశించుతారని తేలుతుంది.

ప్రఖ్యాత అమెరికన్ జీవోత్పత్తి శాస్త్రజ్ఞులైన కుర్టుసెరను సేకరించి ప్రచురించిన లెక్కలు, చాలా వ్యాధులలో స్త్రీలకంటె పురుషుల మరణాలే ఎక్కువ అని తెల్పుతున్నాయి.

పరిణామంలో పురుషులు నిర్వహించే యీపాత్రనుబట్టి అన్ని విషయాలలోనూ స్త్రీలకంటె పురుషులే ఎక్కువ మార్పులకు గురి అవుతున్నారని గిరోదక్యాను నమ్ముతున్నారు. ఎత్తులోనూ, బరువులోనూ, ఇంకా అనేక ఇతర విషయాలలోనూ వారిలో ఎక్కువ మార్పులు వస్తాయి. జీవితంలో కూడ దీనిని మనం చూస్తున్నాం. ఆ విధంగా పురుషులలో కొత్త లక్షణాలు ఎక్కువ తరచుగా వస్తున్నాయి. తద్వ్యతిరేకం స్త్రీలలో మూలసూత్రాలు మరింతబలముగా ప్రకటితమవుతున్నాయి.

గిరోదక్యాను సిద్ధాంతం, జీవోత్పత్తి శాస్త్రపు మూలసూత్రాలను కాదనడం లేదని నిపుణులఅభిప్రాయం. ఎకడమీషియను ఇవాన్ ప్మాల్ గౌతెను ఇలా అన్నారు; నాకు తెలిసినంతవరకు, స్త్రీపురుషుల మధ్యనున్న పరస్పర సంబంధాన్ని గురించి అర్థం చేసుకోడానికి జరిగిన మొదటి ప్రయత్నమిది. అది విజయవంతమైందని నేను భావిస్తున్నాను.

ఒక చైనా సైనికుని నిర్బంధం

లక్నో, నవంబర్ 30

ఇండియా- టిబెటు మధ్య సరిహద్దులమదాటి మనాలోయ ప్రాంతంలో భూభాగంలోకి చొచ్చుకువచ్చిన ఒక సాయుధ చైనా సైనికుని నవంబర్ 28న యు. పి. సాయుధపోలీసు దళం నిర్బంధించినట్లు నేడిక్కడికి అధికార రీత్యా తెలిసింది.

....×

రైల్వేల ఆదాయంనుండి రాష్ట్రాలకు యెక్కువ వాటాకు సిఫారసు

న్యూఢిల్లీ, నవం 30

ప్రయాణీకులు తెల్లించేచార్జీలనుండి రైల్వేలకువచ్చేఆదాయములోరాష్ట్రాలకు యెక్కువ వాటాను ఇవ్వడానికి పార్లమెంటు రైల్వే వ్యవహారాల కమిటీ సిఫారసు చేసింది. ఈసంవత్సరం రైల్వేలఆదాయం నుండి రు. 12.50 కోట్లు రాష్ట్రాలకు లభించగా, ఈ సిఫారసు ఆమోదింపబడినవచ్చేవేడు రు. 16 25 కోట్లు లభించగలవు.

ఖచ్చితంగాను,త్వరగాను నిర్ణయించే పద్ధతికోసం చాలా కాలముగా ఎదురుచూస్తున్నారు. పాత పద్ధతి ప్రకారం ఆవిషయము తెలుసుకోడానికి 15-20నిమిషాలు పడుతుంది. అయినా అది ఖచ్చితమైన పద్ధతి కూడా కాదు. అందుకు ప్రతి పరీక్షలనకూ 10 మనవు సెంటీమీటర్ల సల్ఫూరికు యాసిడు, ఒక మనవు సెంటీమీటరు ఐసోయామిల్ ఆల్కహాలు కావాలి. ఈలెక్కను సాలీనా బోలెడంత రసాయనిక ద్రవ్యాలు ఖర్చుఅవుతాయి.

మనం తీసుకునే ఆహారములో పాలు ఎంతభాగం వుండాలో నిర్ణయించడానికి, పాలఉత్పత్తిరికార్డులను పెట్టడానికీ, పాడి పశువులను పెంచేవారికి తగినవారితో సిఫారసు నివ్వడానికీ, పాలలో ఎంతవెన్న వున్నదీ ఖచ్చితమైన లెక్కలెయ్యడము అవసరం. ఉత్తమజాతి పశువులను అభివృద్ధిచేయడానికి కూడా ఈ సూచిక అవసరం.

పాలలో తయారుచేసే ఇతర ఆహారపదార్థాల కంటె ప్రత్యేకమైన భౌతిక లక్షణాలేవీ వెన్నలో లేవు. బైలో రష్యను శాస్త్రజ్ఞులు రూపొందించిన వెన్నను కలిచే సాధనం (బటర్ మీటరు) మూడు నుండి నిమిషాలలో పాలలో వెన్న ఎంతవున్నదీ తెల్పుతుంది.

నూనె గింజలలోనూ, మొక్కలలోనూ చమురు ఎంతవుందో తెల్పుకోడానికి కూడా ఈ కొత్తసాధనం ఉపయోగపడుతుంది. కోడుమ మొదలైన జిగురు పదార్థాలనూ, కృత్రిమ నార, పీచు మొదలైన వాటిని తయారుచేసే పరిశ్రమలకు ఈ సమాచారం తెలియడం చాలా ముఖ్యం.

లేఖావళి

విశాఖపట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీ

ఆర్యా!

ఆంగ్లో-అమెరికన్ నిపుణులబృందం నాలుగవప్రదేశాలలో స్థాపించబడే ఉక్కుఫ్యాక్టరీకి ఉత్తమ స్థలముగా విశాఖపట్టణాన్ని నిర్ణయించారు. నిపుణులు పరిశీలించిన స్థలాలలోకెల్లా విశాఖపట్టణాన్ని నిర్ణయించటం నిజముగా ఆంధ్రులకు అత్యంత సంతోషకరమైన విషయం.

అడుగడుగునా ఆంధ్రులకు అన్యాయము జరుగుతోంది. ఆంధ్రులు కేంద్రకాబినేట్ లో ముగ్గురుఉన్నారు అన్నీ ఉన్నాయికాని అల్లుడినోట్లో శని అన్నట్లు మనల్ని అంతా చిన్న చూపు చూస్తారు. పరిశ్రమలలోనేమి, ఋణాలు మంజూరుచేయడంలోనేమి ప్రతివిషయములో ఆంధ్రులకు అన్యాయము జరుగుతోంది.

రాజమండ్రివద్ద రైలు-రోడ్డు బ్రిడ్జి కొరకు ఎన్నో ప్రయాసలు పడవలసి వచ్చింది. అదే మద్రాసునుంచి కన్యాకుమారి వరకు అదనపురోడ్డు కావలసి వస్తే ఏమాత్రం ఇబ్బంది కల్గలేదు.

భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీని రామచంద్రపురంలో స్థాపిస్తామని ప్రకటించి ఆతర్వాత పక్షపాత దృష్టితో రెండుయూనిట్లుగా విభజించి ఒక యూనిట్ తిరుచిరాపల్లిలోను, మరియొక యూనిట్‌ను రామచంద్రాపురంలో స్థాపించారు.

దేశానికి ధాన్యాగారంగా విలువనిడుతున్న ఆంధ్రదేశపు రాజధానియైన హైదరాబాదును విడిచి దక్షిణ ఆహారమండల కార్యాలయం మద్రాసులో స్థాపించడం వింతగావుంది.

ఇక ఇలాగే హైదరాబాదుపట్టణం భారతదేశంలో 5వ స్థానాన్ని ఆక్రమిస్తుంది. 12 లక్షలుపై చిలుకు జనాభాకల్గి వివిధ శాఖా వర్గాలవారి పట్టణంగాను, ఉత్తర దక్షిణ దేశాల "కాస్మోపాలిటన్‌సిటీ"గా పేరొందిన హైదరాబాదును కేంద్రప్రభుత్వము 'ఎ' నగరంగా ఎందుకు ప్రకటించ లేకపోయింది?

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణము దేశానికి అత్యవసరం. నేడు దేశం ఆహారసమస్యను తీవ్రంగా ఎదుర్కొంటోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టువల్ల అనేకఎకరాలభూమి సాగునీరు పట్టి అధికాహారోత్పత్తికి తోడ్పడతీరుతుంది. ఐనా కేంద్ర ప్రభుత్వము దాని నిర్మాణబాధ్యతను వహించి అధికాహారోత్పత్తికి తోడ్పడటానికి ఎందుకు వెనుకంజ వేస్తారు.

ఇలా ఆంధ్రులకుజరిగిన అన్యాయాలనుఎన్నయినా ఏకరువుపెట్టవచ్చును. విశాఖపట్టణాన్ని నిపుణులు సూచించగా మద్రాసు, మైసూరు ప్రభుత్వాలు కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి చేస్తు కుమ్ములాట ప్రారంభించాయి, ఎందుకోగాని ఆంధ్రదేశంలో పరిశ్రమ స్థాపించిన మద్రాసు, మైసూరు ప్రభుత్వాలు వాటాలు కోరుతాయి.

కాని మైసూరు తుంగభద్రా నీటిని సరఫరా చేయమన్నా మద్రాసు వైపేలి ప్రాజెక్టునుండి విద్యుచ్ఛక్తి సరఫరా చేయమన్నా వెనుకంజ వేస్తాయి. కాని వారికి ఆంధ్ర దేశము నుండి సమ్మతిగా ఆహార ధాన్యాలు కావాలి. మైసూరు,మహారాష్ట్ర ప్రభుత్వాలు 1951 నాటి ఒప్పందాన్ని కాలదన్ని నేడు కృష్ణా, గోదావరి జిల్లాలలో అధిక వాటాలు కావాలంటున్నాయి. ఇలా అన్ని రాష్ట్రాలు ఆంధ్రదేశాన్ని అన్యాయం చెయ్యాలని చూస్తున్నాయి.

కాబట్టి ఇకనయినా ఆంధ్రదేశము మేల్కొనాలి. ఇకనయినా భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీవలె ఉక్కు ఫ్యాక్టరీని యూనిట్లుగా విభజించకుండా కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. మైసూరు, మహారాష్ట్ర మధ్య ప్రదేశ్ రాష్ట్రాలు తెరవెనుకచేస్తున్న ఒత్తిడికి కేంద్రప్రభుత్వము లొంగిపోకుండా చూడవల్సిన బాధ్యత మన ఆంధ్రనాయకులపై నున్నది. హోస్పేటకంటే విశాఖపట్టణములో ఉక్కుఫ్యాక్టరీకి ఖర్చుతక్కువ. అంతేగాక అది తీర ప్రాంతం. ఎగుమతి, దిగుమతులకు అది చాల ఉపయోగపడి ఖర్చులను తగ్గిస్తుంది. అంతేగాకుండా పారిశ్రామికంగా ఎంతో వెనుకబడి వుంది. కాబట్టి ఆంధ్రదేశము పారిశ్రామిక పురోభివృద్ధికి ప్రభుత్వముం కృషి చేసి, విశాఖపట్టణంలో ఉక్కుఫ్యాక్టరీకి తప్పక స్థాపించడానికి కృషి చేయాలి. మొదట్లోనిర్ణయించినట్టుగా భారీకర్మాగారాన్ని విశాఖపట్టణానికే కేటాయించాలి. విశాఖపట్టణములో ఉక్కుఫ్యాక్టరీ స్థాపించబడి, ఆంధ్రులోకాలు సాఫల్యంపొంది, ఆంధ్రదేశం పారిశ్రామికంగా పురోగమించి రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యను నిర్మూలించగలదని ఆశిస్తున్నాము.

హాయత్‌నగర్, చెమ్నూరి బాబురావు
బూరం జనార్దన్

లాల్ దర్వాజా ప్రాంతంలోవిద్యుచ్ఛక్తి లోపాలు

ఆర్యా!

సుమారు రెండు మాసములుగా లాల్ దర్వాజా ప్రాంతములో విద్యుచ్ఛక్తి తరచుగా సక్రమంగా లేక ప్రజలలో విద్యుచ్ఛక్తి శాఖ "దాగుడుమూతలు" ఆడుతున్నారంటే అతిశయోక్తి లేదు.

షాలీబండా నుండి, లాల్ దర్వాజా ప్రాంతాలవరకు వీధిదీపాలు పూర్తవుతుంటే దీపాలను గుర్తుకు తెస్తున్నాయి. ఇంక ప్రతిఇంట్లో విద్యుత్ దీపాలున్నా కిరోసిన్ లేక నూనెదీపాలు వుండవలసిందే. చీకట్లో వాహనాలు ప్రజల చిందులాట చూడవలసిందే గాని వాళ్ళు నడవలేరు.

"దినదినగండం నూరేళ్ళఆయుష్షు" అన్నట్లు అడుగడుక్కీ దీపాలు ఆరిపోవడం- దుకాణాలలో వ్యాపారాలు స్తంభించిపోవడం- నీధులలో ప్రమాదాలు సంభవించి కీచులాటలు జరగడం పరిపాటి. ఏదో ఒకరోజున విద్యుత్ సరఫరా నిలిచి పోయిందంటే నలుగు సంవత్సరం పొడుగునా అనునిత్యం కొద్దిగంటలు ఇలా సరఫరా ఆగిపోవటం ఘోరం. ప్రజా జీవితానికి పెనవేసికొని పోయిన ఈ విషయములో అధికారులు శ్రద్ధతీసికొనక ప్రజాజీవితంతో ఆటలాడు కొంటున్నారనిపిస్తున్నది.

నేటికయినా విద్యుచ్ఛక్తిశాఖవారు తమ ప్రాంతం ప్రజలకు విద్యుత్ సరఫరా సక్రమంగా జరుగుటకు తగినకృషి చేస్తారని భావిస్తాను.

ఇట్లు
నూతి నారాయణరావు
లాల్ దర్వాజా
హైదరాబాద్-2.

....

సివిల్ సప్లయిస్‌వారి నిర్లక్ష్య వైఖరి

ఆర్యా,

రాజధానిలోని హైదరాబాద్‌లోని నిండువారికయి నగరంలో రేషన్ కార్డుల సరఫరా కొరకయి 4 బ్లాకులు నియమించినారు. దీనిలో వ్యాపారులు సంవత్సరాలకొల్లి పెద్ద పెద్ద పట్టణాలకు వెళ్ళి తమ, తమ వ్యాపారాలు చూచుకొందరు. మరియు హైదరాబాదు పట్టణానికివేలకొలది సంఖ్యలో నివసించుటకు వస్తున్నారు.

అట్టివారికై ఈ4బ్లాకులలో రేషన్ కార్డులు సరఫరా చేస్తున్నారు. కాని ఈబ్లాక్ ఆఫీసులో క

ప్రభుత్వక్రయాల కేంద్ర సలహా సమితి

న్యూఢిల్లీ, నవం 30

ప్రభుత్వ క్రయాలకు సంబంధించిన కేంద్ర సలహా సమితి పునర్వ్యవస్థీకరించబడిన దరిమిలా, ఆ సంఘం తొలి సమావేశం నేడిక్కడ జరుగుతుంది. కేంద్ర పన్నులు, సాంకేతిక అభివృద్ధి వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య అధ్యక్షత వహిస్తారు.

ప్రభుత్వానికి కావలసిన సరుకులు కొనుక్కునే విషయంలో అనుసరించవలసిన విధానం, తదితర అంశాలను గురించి కీలకమైన పురోభివృద్ధికై వాటి ప్రభావం మొదలయిన అంశాలు ఈ సమావేశంలో చర్చకు రాగలవు. అవినీతి నిర్మూలనకు సంతానం సంఘం చేసిన సిఫార్సులదృష్ట్యా అమలుజరుపుతున్న చర్యలను ఈ సమావేశం సమీక్షిస్తుంది. కేంద్ర మంత్రులు శ్రీయుతులు కె. యల్. హోరీ, ఎ. యం. థామస్, టి. యస్. సి. గ్ పాల్గొంటారు. ఈ సమావేశంలో ప్రసంగిస్తారు.

ప్రేక్షకులచే థియేటర్లు నిండిపోవుచున్నవి...

దీపక్ — హైదరాబాద్ | నటరాజ్ — సికిందరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30

మరియు రాజరాజేశ్వరి-వరంగల్

జెమినీ వారి మహత్తర తెలుగు చిత్రం

ఆడబ్రతుకు

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య | సంగీతం: విశ్వనాథన్ రామమూర్తి

పాటలు: సి. నారాయణరెడ్డి, ఆచార్య ఆత్రేయ | మాటలు: ఆచార్య ఆత్రేయ

తా: ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, శాంతారావు, దేవిక పద్మనాభం, గీతాంజలి.

10వ సంయుక్త వారం

ప్రసాద్ ప్రొడక్షన్స్:

* ఇల్లాలు * (కలర్ బ్లాక్ & వైట్)

దర్శకత్వం, ఎడిటింగ్: ఎ. సంజీవ్‌రావు | సంగీతం: కె. వి. మహదేవన్ | పర్యవేక్షణ: ఎల్. వి. ప్రసాద్

కథ, సంభాషణలు: ముళ్ళపూడి వెంకటరమణ

తా: నూతన నటుడు కె. వి. నాగేశ్వరరావు, గీతాంజలి, ప్రభాకరరెడ్డి, వాసంతి, చలం, చదలవాడ, అల్లు రామలింగయ్య.

జగత్-సైదాబాద్, హై | రాజేశ్వర్-సికిందరాబాద్

ఆటలు: 6-00, 9-30 | ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు తీరంబాజ్ కరీంనగర్ | కృష్ణటాకీస్ సూర్యాపేట

2-12-1965 నుండి:

రాహత్ మహల్ ముషీరాబాద్ | వెంకటలక్ష్మి టాకీస్ ఖమ్మంమెట్

తదుపరిమార్పు: శ్రీరామటాకీస్ - కొత్తగూడెం

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

సమ్మీకపూర్: అత్యంత వినోదాత్మకంగా నటించిన చిత్రం

హిరన్ ఖిరన్:

జబ్ జబ్ ఫూల్ ఖిలే

(ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: సూరజ్ ప్రకాష్ | సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

తా: నంద, శశికపూర్, ఆగ, బి. బి. థల్లా, షమ్మి, వేదిఫరీద.

ది ల్షాద్ — హైదరాబాద్ | అలంకార్ — సికిందరాబాద్

రోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30

మరియు ప్రకాష్-గుల్బర్గా -ఫిల్మాస్ రిలీజ్

8వ సంయుక్త వారం

అంజలీదేవి సమర్పించు చిన్నీ ప్రదర్స్ వారి:

* సతీ సక్కుబాయి *

తా: అంజలీదేవి, రంగారావు, శాంతారావు, సూర్యకాంతం, గుమ్మడి, రేలంగి, గిరిజ.

సాగర్ — హైదరాబాద్ | అంజలి — సికిందరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 | ఆటలు: 2-15, 6-00, 9-30

అంజలిలో అభిరి వారం —వాణీ రిలీజ్

"సాహిత్యం నిత్యజీవిత ప్రతిబింబం"

బ్రదుకా సాయంకళాశాలలో శ్రీ గంటిజోగి సోమయాజి అభిభాషణ

హైదరాబాద్, నవంబరు 30

"సాహిత్యము అవిచ్ఛిన్న సంప్రదాయ సిద్ధమైనది. అది అనేక శతాబ్దాలుగా సంక్రమిస్తూ వచ్చే ప్రజల అనుభవ ఫలితము వాఙ్మయములో పూర్తిగా కొత్తదీ ఏమీ లేదు మరుగున పడివున్న పాత విషయాన్ని వెలుగులోనికి కొనివచ్చి వాటికి మెరుగులు దిద్దటము మాత్రమే ఏకవులకైనా సాధ్యమవుతుంది కాని పూర్వములేని వాటిని సృష్టించటము కేవలము అనుభవము, అల్పత్వానికి, అవకాశములే విశాల విజ్ఞానాన్ని సమకాలికులకేగాక భావితరాలవారికి సైతము అవిరళముగా అందించ గలిగినప్పుడే ఏకావ్యానికైనా శాశ్వతత్వం సమకూరుతుంది ఆధ్యాత్మిక మార్గములో, భక్తి రసవళములో జీవిత దుఃఖసాగరాన్ని మానవుడు అధిగమించేలా చేయటములో ప్రాచీన కావ్యాలు ప్రణుతికెక్కాయి. ఆనాటి సాంఘికావసరాల్ని ఒకవైపు దృష్టిలో ఉంచుకుంటూనే మరొకవైపు సామాన్యునిలో ఉన్నతమైన శక్తుల్ని ప్రజ్వలింపజేయటము సామాయణ భారతముల విశిష్టత. సాహిత్యము నిత్యజీవితాన్ని ప్రతిబింబించాలి. యాదార్థ్యములోని ఔన్నత్యాన్ని ఆదర్శ రూపములో చూపించటమే బోధక రచనల లక్షణము. పాశ్చాత్య విజ్ఞాన ప్రపంచములో పడిపోయి దేశీయ సాంప్రదాయాల్ని విడిచి అన్యసంస్కృతిని అనుకరించటములో మనము విజ్ఞానాభివృద్ధిలో ఎప్పుడూ. ద్వితీయ స్థానానికే కాని ప్రథమ స్థానము పొందలేక పోతున్నాము. స్వధర్మాన్ని నిర్వర్తింపజేసే మాతృదేశ పరిరక్షణకు ఉపకరించే మానవ విలువల్ని చాటే ఆత్మజ్యోతిని వెలిగించే పాఠకులలో ఉత్సాహాన్ని ఉత్సాహ బుగ్గించే కావ్యాల్ని సృష్టించటము ఆధునిక యువకవుల కర్తవ్యము" అని ఆచార్య శ్రీ గంటిజోగి సోమయాజి గత గురువారము ఇక్కడ బ్రదుకా వాణిజ్య సాయంకళాశాల తెలుగు సారస్వత సమితిని ప్రసంగిస్తూ అభిభాషించారు.

సభకు అధ్యక్షత వహించిన ఉస్మానియా విశ్వవిద్యాలయము తెలుగు శాఖాధ్యక్షులు డా: దివాకర్ల వేంకటావధాని శ్రీ సోమయాజికి తమకూ గల గురుశిష్య సంబంధాన్ని తెలిపి, ఆంధ్ర, ఆంగ్ల సంస్కృత, కన్నడ భాషలలో శ్రీ సోమయాజికుగల పాండిత్య ప్రకర్షను ప్రస్తుతించారు. వారి "ఆంధ్ర భాషా విశారదం" వారి భాషాతత్వ పరిశోధనకు జీవియమైన నిదర్శనమని డాక్టరు అవధాని అన్నారు. "రామచంద్రుని హంపీ యాత్ర"లోనూ, రాష్ట్రపతి రాధాకృష్ణన్ జీవిత చరిత్రపై వ్రాసిన సంస్కృత శ్లోకమయమైన కావ్యంలోనూ వారి కవితా కౌశలం వెల్లడయిందని డా: అవధాని పేర్కొన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కొలగుంట శ్రీనివాస్ సాగతోపన్యాసమిస్తూ త్వరలో విశ్వవిద్యాలయ స్థాయిలో తెలుగు బోధనా భాషకావటము భాగ్యమనీ ఇటీవల రాష్ట్ర శాసనసభ ఆమోదించిన సవరణల బిల్లుల్ని బట్టి ఈ అంశము తేలిపోయిందనీ కనుక మాతృభాషలో చాలినంత పాండిత్యము సంపాదించడము విద్యార్థుల విధి అని అన్నారు.

సాయంకళాశాల ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్న శ్రీ ఆర్. రంగాచారి, సమితి అధ్యక్షుడు శ్రీ యన్. పవన కుమార్ కూడా ప్రసంగించారు.

హితవరి శ్రీ పి వి చలపతిరావు శ్రీ సోమయాజి, శ్రీ అవధానులను సవరత్న పద్యమాలికతో అలంకరించారు.

కార్యదర్శి శ్రీ కె. సి. హెచ్. కేశవరావు వందన సమర్పణతో, సాంస్కృతిక వినోద కార్యక్రమంతో సభా కార్యక్రమము ముగిసింది. —

భారత హైకమీషన్ సిబ్బంది కుటుంబాలు

కరాచీనుండి బ్రిటిష్ నౌకలో బొంబాయి చేరిక

బొంబాయి, నవంబరు 30

పాకిస్తాన్‌లోని భారత హైకమీషన్ సిబ్బందిలో పలువురు వారి కుటుంబాలతోసహా ఈమధ్యాహ్నము బ్రిటిష్ నౌక ఎస్. ఎస్. దేవోనియాలో కరాచీనుండి ఇక్కడికి చేరారు.

కరాచీలో నిర్వహించబడిన సింధియా కంపెనీ నౌకలైన "సరస్వతి", "అలరాణి"ల నావికా బృందము మరో 150 మంది కూడా నేడు బొంబాయి చేరారు. —+

రు- 60 వేలు విలువచేసే నల్లమందు పట్టుబడి

రాయపూర్ నవం 30

రాయపూర్ రైల్వేపోలీసులు గత రాత్రి 9 గంటలకు నల్లమందును పట్టుకున్నారు. దీనివిలువ రు 60 వేలు వుంటుందట.

ఇందోర్ నుండి బాత్రేరు వెళ్తున్న ఒక ప్రయాణికునివద్దనున్న నల్లమందుదొరికింది.

1967 లో ప్రపంచ నిరాయుధీకరణ సభ

చైనాతో సహా అన్ని దేశాలకూ స్థానమివ్వాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయం

ఐక్యరాజ్యసమితి, నవం 30

ప్రపంచ నిరాయుధీకరణ మహాసభను 1967 వ సంవత్సరంలోగానే జరుపాలన్న తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది.

కమ్యూనిస్టు చైనాతో సహా అన్ని దేశాలు ఈమహాసభలో పాల్గొనటకు అవకాశమున్నాదని ఈతీర్మానంలో పేర్కొనబడింది. తీర్మానానికి వ్యతిరేకంగా ఎవరూ ఓటుచేయలేదు.

రాజకీయ సమితి సభను జనరల్ అసెంబ్లీ ఆమోదించే సందర్భంలో ఫ్రాన్సుతో సహా ఆరురాజ్యాలు ఓటింగులో పాల్గొనలేదు. కొమిటాగ్ చైనా ప్రతినిధి తటస్థంగా వున్నారు.

ఈమహాసభను వియన్నాలో జరుపవలసినదిగా ఆస్ట్రేలియా ప్రతినిధివర్గం సూచించింది.

ఇటువంటి మహాసభ జరుగుట అవసరమన్న భావాన్ని అమెరికా, బ్రిటన్, రష్యాలు వ్యక్తపరచుతూ, తీర్మానానికి అనుకూలముగా ఓటు చేశాయి.

ఉథాంట్ ప్రసంగం

తీర్మానం ఆమోదించబడినతర్వాత ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ప్రసంగిస్తూ కొన్ని విషయాలలో ఈతీర్మానం 'అసామాన్యమైన' దని అన్నారు.

ఇట్టి మహాసభను జరుపాలన్న ప్రతిపాదనను కావాలనే సమితిచేయలేదని, అందుచేత ఈతీర్మానాన్ని తాము ప్రతిపాదించలేదని అన్నారు.

అన్నిదేశాలను నిరాయుధీకరణ సమావేశానికి ఆహ్వానించే సదవకాశం ఇపుడు లభించిందనీ, ప్రపంచ నిరాయుధీకరణను విస్తృత ప్రాతిపదికపై ప్రపంచ వ్యాప్తంగా అమలు జరిపే అవకాశం దొరకటం సంతోషకరమైన విషయమనీ ఉథాంట్ అన్నారు మహాసభను జయప్రదం చేయుటకు చాలా ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందనీ సంప్రదింపులు సాగించటంలో కొంత మెలుకువను ప్రదర్శించవలసి ఉంటుందనీ కార్యదర్శి అన్నారు.

సమావేశం జరిపే బాధ్యతను ఐక్యరాజ్యసమితి తీసికొనక పోయినా, సన్నాహక సంఘం కోరినట్లయితే సమితి తగిన సహాయాన్ని అందజేస్తుందని కూడా తీరన్నారు.

కొరియా, వియత్నాంవలె విభజించబడివున్న దేశాలు రెండుభాగాల ప్రభుత్వాలూ ఈమహాసభలో పాల్గొనవచ్చని తీర్మానంలో పేర్కొనబడినా, ఆచరణలో కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనక తప్పదని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈమహాసభ జరుపుటకు సన్నాహ సమితిని ఏర్పరచాలనీ, దీనిలో విస్తృత ప్రాతిపదికమీద దేశాలకు ప్రాతినిధ్యమీయాలనీ, 1967 వేసవిలో వియన్నాలో మహాసభను జరుపాలనీ భావించబడుతున్నదని పరిశీలకులంటున్నారు.

అణ్వాయుధాలున్న దేశాలు కలసి ఏమైనా నిరాయుధీకరణను సాధించగలవేమోగాని సకల దేశాల సమావేశం ఈ సమస్యను పరిష్కరించలేదన్న భావాన్ని ప్రాన్సు వ్యక్తపరచింది.

.....

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజు హైద్రాబాదు

ఫోన్ : నెం 62262

హైదరాబాదు, నవంబరు 30

పసుపు	90-00 140-00
కం: లు	90-00 92-00
ఎర్రకందులు చిన్నవి	82-00 85-00
పెసళ్ళు	90-00 93-00
మినుములు	80-00 83-00
శనగలు	140-00 155-00
ఉలవలు	65-00 66-00
బెల్లం	35-00 52-00
నజ్జలు	60-00 70-00
తైదలు	64 00 65-00
మిర్చి	260-00 330-00
చింతపండు	160 00 240-00
ఉల్లిగడ్డ	25-00 35-00
గోధుమలు	120-00 130-00
ఎర్రగోధుమలు	105-00 110-00
ముక్క గోధుమలు	115-00 120-00
కుసుమలు	103-00 105-00
నువ్వులు	165-00 205-00
ఇలాతిపల్కుచిన్న	130-00 132-00
ఇలాతిపపెద్దది	160-00 165-00
ఆముదాలు	100-00 105-00
పత్తిగింజలు	98-00 70-00
పెద్ద కంది పప్పు	125-00 129-00
చిన్నకందిపప్పు	110-00 115-00
మినుప పప్పు	95-00 104-00
పెసరపప్పు	115-00 119-00
శిరిశనగపప్పు	120-00 125-00
ధనియాలు	190-00 240-00
ఇలాతిజాయ	100-00 105-00
పల్లిసూనె	32-50 32-75
మెంతులు	103 00
ఎల్లిగడ్డ	35-00 55-00
తెల్ల్లుర్లు	100-00 106-00

అక్షరాలన్నింటినీ కమ్ప్యూటర్ కూర్చిన మొదటి ఇంగ్లీష్ నవల

లండన్, నవం 30

అచ్చువేయవలసిన పుటలలోని అక్షరాలన్నింటినీ కమ్ప్యూటర్ కూర్చిన మొదటి ఇంగ్లీష్ నవల "మిల్ స్టోన్" ఇటీవల ప్రచురితమైనది లండన్‌లోనిబీడెకు ఫీల్డు-పబ్లిషర్స్- లిమిటెడ్ యీ వలను ప్రచురించినది. ఐరోపా అంతటిలోనూ అక్షరాలన్నింటినీ కమ్ప్యూటర్ కూర్చిన మొదటి ఇంగ్లీషు నవల "మిల్ స్టోన్"

ఈపద్ధతిని "లాసేపీ"-అంటారు కమ్ప్యూటరుతో అక్షరాలను కూర్చేపద్ధతి ఇది. వాక్యపటలనుంచి, లేదా చిల్లులు చేసి నుంచి ప్రత్యేక రకం టేపు ఈ పద్ధతిలో తయారు అవుతుంది.

అక్షరాలను కూర్చే పనిని త్వరగా తెప్పించడం యీపద్ధతి ప్రధాన ప్రయోజనం. అంతేకాదు అవసరమయ్యే కిడ్డు బాట్లను టేప్ మీదచేసి, ఎంత కాలమైనా యీటేప్‌ను భద్రం చేసుకొని అవసరమైనప్పుడు మళ్ళీ ప్రతులను సులభంగా అచ్చువేసుకొనవచ్చు. కావాలంటే చాలా తక్కువ ఖర్చుతో టైపులను మార్చుకొనవచ్చు కూడా. ....—

విదేశాలకు పంపుతున్న ఎం.పి.ల ప్రతినిధివర్గాలు

లోకసభలో ప్రధాని సమర్థన

న్యూఢిల్లీ, నవ బరు 29

ఇటీవలి ఇండో-పాకిస్తాన్ సంఘర్షణ వాతావరణములో భారత ప్రభుత్వ దృఢ వైఖరిని స్పష్టపరిచే దుకు విదేశాలకు ఎం. పి. ల ప్రతినిధి వర్గాల పంపే విధానాన్ని నేడు లోకసభలో ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి సమర్థించారు.

మనం ప్రతినిధివర్గాలను పంపిస్తున్న దేశాలన్నీ అకస్మాత్తుగా భారత దేశానికి విరుద్ధంగా ఆలోచించడం ప్రారంభించినట్లు అందువల్లనే ప్రతినిధివర్గాల్ని పంపాల్సి వస్తున్నట్లు ఊహించ రాదని ప్రధానిఅన్నారు. ఈ ప్రతినిధి వర్గాల ద్వారా ఆయా దేశాలతో సంబంధావగాహనలు హెచ్చి మరింత అనుకూల వాతావరణ మేర్పడినట్లయిన చెప్పారు.

కాంగ్రెసు సభ్యులొకరిద్దరితో సహా పలువురు సభ్యులు నేడు లోకసభలో ఇటువంటి ప్రతినిధివర్గాలవల్ల ప్రయోజనాన్ని సవాలు చేశారు. లోకసభ చర్చల్లోనే మామూలు దౌత్యకార్యాలయాల కృషితోపాటు భారత వైఖరిని మరింత అవగాహన పరిచే చర్యలు తీసుకోవాలని సూచించ బడిందనీ ఆ మేరకే ఈ ప్రతినిధి వర్గాల్ని పంపుతున్నామని ప్రధాని వివరించారు.

ఈ పార్లమెంటరీ ప్రతినిధివర్గాల్ని స్పీకర్ పంపడము లేదు- కాబట్టి వాటిని పార్లమెంటరీ ప్రతినిధివర్గాలన రాదని శ్రీ హెచ్. వి. కామత్ అక్షేపణ తెలిపారు. +—

ఖన్నరలతుల దాకా పోలీసు జవాన్‌ల సమీక్షణ

హైదరాబాద్, నవం 30

నిన్న శాసనసభలో ఒక ప్రశ్నకు హోంమంత్రి మీర్ హమ్మద్ అలీఖాన్ జవాబిస్తూ ప్రస్తుతం పోలీసు జవాన్ల సంఖ్యేమిటి? అమరైయున్న మొత్తం రు 660518 అనిచెప్పారు. 1963-64 లో ఆమొత్తం రు 71458, 64-65 లో రు. 81862 వుండేదని కూడా ఆయన తెలిపారు

రైతులు అదనపుశిస్తు చెల్లించరాదు

సుప్రీం కోర్టులో అపీలు తేలే వరకూ ఆగాలని శ్రీ లచ్చన్న

హైదరాబాదు, నవం 30

అదనపు భూమిశిస్తు చట్టం చెల్లదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టుఇచ్చిన తీర్పుపై ప్రభుత్వము కాలించుకొన్న అపీలును సుప్రీంకోర్టు పరిష్కరించే వరకూ రైతులు అదనపుశిస్తును చెల్లించకుండా ఉండాలని రాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ లచ్చన్న నేడొక విజ్ఞప్తి ప్రకటన కావించారు.

మొట్టమొదట ప్రభుత్వం తమకు నోటీసులివ్వాలని కోరుతూ రైతులంతా దరఖాస్తులు పెట్టుకోవాలని ఆయన సూచించారు గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వము వసూలు చేసిన అదనపుశిస్తు మొత్తాన్ని కోర్టులో డిపాజిట్ చేసి సుప్రీంకోర్టులో అపీలు పరిష్కారమయ్యేవరకూ ప్రభుత్వం వేచిఉండాలని శ్రీ లచ్చన్న అభిప్రాయం వెల్లడించారు.

రష్యానుండి న్యూస్ ప్రింటు దిగుమతి

ప్రచారశాఖ ఖర్చులు రెండు కోట్లు తగ్గించదలచినట్లు శ్రీమతి ఇందిరాగాంధి వివరణ

న్యూఢిల్లీ, నవం 30

రేడియో, ప్రచారశాఖలకయ్యే ఖర్చులో వచ్చే సంవత్సరం రెండు కోట్లు తగ్గించ దలచినట్లు ఈశాఖ మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి సలహా సంఘ సమావేశంలో వెల్లడించారు. ఇందువల్ల ప్రచార కార్యక్రమము కొంతవరకు కొరవడ వచ్చని కూడా వివరించారు.

సలహాసంఘ సభ్యులు ఈతీరుకు వ్యతిరేకించారు. అత్యవసర పరిస్థితులలో ఇట్టి కోత వాంఛనీయం గాదన్నారు ఇంతవరకూ జరుగుతున్న స్థాయిలోనే ముందు కూడా ప్రచార విభాగ కార్యక్రమం జరగాలని సలహా సంఘ సభ్యులు సూచించారు.

సభ్యుల అభిప్రాయాలను ఆర్థిక మంత్రిత్వశాఖకూ, ప్రణాళికాసంఘానికి తాము నివేదిస్తామని మంత్రిణి చెప్పారు.

రష్యానుండి న్యూస్ ప్రింట్

పత్రికలకువాడే న్యూసుప్రింటు కొరతను ప్రస్తావిస్తూ శ్రీమతి ఇందిరాగాంధి త్వరలో రష్యానుండి కొంత న్యూస్ ప్రింటు రానున్నదని, దీనివల్ల పరిస్థితి కొంత మెరుగుపడగలదనీ మంత్రిణి చెప్పారు. రూపాయ కరెన్సీ చెల్లించే పద్ధతిమీద ఎచ్చటినుండయినా న్యూస్ ప్రింటు తెప్పించగల అవకాశాలు ఉన్నాయేమోనని పరిశీలిస్తున్నట్లుకూడా మంత్రిణి వెల్లడించారు. న్యూస్ ప్రింటు సలహాసంఘ సమావేశము డిశంబరులో జరుగుతుందనీ, దానిలో ఈవిషయం చర్చించబడుతుందనీ మంత్రిణి అన్నారు.

కొమ్మిరిపేల టన్నుల న్యూస్ ప్రింటు దిగుమతికి అమెరికాతో ఒప్పందం జరుగకపోవటం, న్యూస్ ప్రింటు తెస్తున్న మన ఓడలను పాకిస్తాన్ నిర్బంధించటంవల్ల న్యూస్ ప్రింటు కొరత ఏర్పడినట్లు రేడియో, ప్రచార శాఖామంత్రిణి వివరించారు.

ఈకొరతను కొంతయినా తీర్చాలనే, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వద్దనున్న తెల్ల కాగితాన్ని కూడా పత్రికలకు విడుదల చేశామనిచెప్పారు

కవి దృక్పథం మారాలి

రంజని సమావేశంలో శ్రీ జాషువా ప్రసంగం

హైదరాబాద్, నవం 30

ఏ జి ఆఫీసు ఆవరణలో రంజని (ఏ. జి. ఆఫీసు తెలుగు సాహితీసమితి) ఆధ్వర్యాన నవంబరు 27న సాహితీ సమావేశం జరిగింది. కవి కోకిల శ్రీ గుర్రం జాషువా తమ కవితా రచనకు ప్రేరణ కల్పించిన అనుభవాల్ని గురించి ప్రసంగిస్తూ సమాజంలో పాతుకుపోయిన దుష్టతను నిర్మూలింపచేయటమే ధ్యేయమని చెప్పారు. పూర్వ కాలంలో రాజాశ్రయంలోనుని కవులు శృంగార రసాన్నే ముఖ్యంగా స్వీకరించి రచనలు సాగించారు. వాటికి సమాజ వ్యవస్థకి సంబంధంలేదు. నేడు సమాజం చాలా విషయాల్లో వెనకబడిఉంది: కవి దృక్పథం మారాలి అని శ్రీ జాషువా చెప్పారు

కష్టాలు అనుభవించిన వారికే నిజమైన కవిత సాధ్యమౌతుంది: బాధలోనే హృదయం పలుకుతుంది. కరుణ రసమే నిజమైనరసం; ఉదాత్తమైన రామాయణాది కావ్య నిర్మాణం ప్రతిపాదిక మీదనే జరిగింది. అని శ్రీ జాషువా అన్నారు. తమ ముంతాజ మహలులోని కొన్ని ఘట్టాలు వారు వినిపించారు.

శ్రీ అమరేంద్ర ప్రసంగిస్తూ శ్రీ జాషువా కవితలోని చమత్కృతిని సోదాహరణంగా నిరూపించారు.

రంజని అధ్యక్షులు శ్రీ ఆచార్య, శ్రీ జాషువాను పరిచయంచేస్తూ వారొక పుట్టు కవి అని శ్రీ జాషువా బాధలు అనుభవించటం ఆంధ్ర జాతికే ఒక వరప్రసాదమనీ కరుణ రస పోషణలో ఆయనను "అభినవ భవభూతి" అనటం అతిశయోక్తి కాదనీ ఆయన అభిప్రాయాలలో మనం ఏకీభవించినా లేకున్నా ఆయన కవిత మాత్రం సర్వ ధారిలోధార్యం అనీ పేర్కొన్నారు.

కార్యదర్శి శ్రీ కె. ఉమామహేశ్వరరావు అభివందనాలు చెప్పారు.

....—

బియ్యం దిగుమతికి ఆలోచన

ఈజిప్టు, బర్మా, థాయిలాండ్‌ల నుండి

న్యూఢిల్లీ, నవం 30

ఐక్యఅరబ్ రిపబ్లిక్, బర్మా, థాయిలాండ్ నుండి బియ్యం దిగుమతి ఏర్పాట్లు కేంద్రం పరిశీలనలో ఉన్నట్లు ఆహార శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ డి ఆర్. చ్యవన్ నేడు లోకసభలో తెలియ చేశారు.

6వ సంయుక్త వారం

రామానంద్‌సాగర్ వారి:

ఆర్జూ

(ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత, దర్శకుడు: రామానందసాగర్

సంగీతం: శంకర్ జైకిషన్

తా: రాజేందర్‌కుమార్, పద్మిని, ఫిరోజ్‌ఖాన్, నజీమా, నజీర్ హుసేన్, ధుమల్, నానాపాల్సీకర్, మాలిక.

జమ్‌ఖుద్ - హైదరాబాద్ | ఆషా - కాలిబండ | మినర్వా - సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ప్రభావ చిత్రం ప్రారంభం: 2-30, 6-00, 9-30

మరియు స్టేట్ - బోరంగాబాద్ | లక్ష్మి - గుల్బర్గా

-కపూర్‌చంద్ అండ్ బదర్స్ రిలీజ్

7వ వారం

జయభేరి పిక్చర్స్ వారి

ప్రచండ భైరవి

సంగీతం: పెండ్యాల

తా: కాంతారావు, రాజనాల, బాలయ్య, నాగయ్య, రాజసులోచన, వాసంతి.

రాహత్ మహల్ — ముషీరాబాద్

ఆటలు: 6-00, 9-30

-ఉషా ఫిల్మ్స్ రిలీజ్

నేటి రాత్రి

అన్నపూర్ణా పిక్చర్స్:

వెలుగు నీడలు

తా: నాగేశ్వరరావు, సావిత్రి, రంగారావు, జగ్గయ్య, రేలంగి, గిరిజ.

నిర్మాత: డి. మధుసూదనరావు (బి. ఎ.)

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు

సంగీతం: పెండ్యాల

కమల్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మహారాష్ట్రకు దొంగతనముగా ధాన్యం సరఫరా

57 క్వింటళ్ళ మక్కజొన్నలు 17 క్వింటళ్ళ బియ్యం పట్టుబడి

నిజామాబాద్, నవం 30

గోదావరినదిని దాటి చిదొంగ వ్యాపారస్తులు నిజామాబాద్ జిల్లా నుండి మహారాష్ట్రకు చేరవేసిన 57 క్వింటళ్ళ మక్కజొన్నలు, పదిక్వింటళ్ల బియ్యం గత శుక్రవారంనాడుపట్టుకోబడ్డాయి. ఈ ఆహార ధాన్యాల విలువ రు- 7వేలు దొంగ వ్యాపారులు యీ ధాన్యాల్ని 12 బండ్లలోను కొన్ని గాడిదలమీద రవాణా చేస్తుండగా రహస్యవ్యాపార నిరోధకదళం అటకాయించి పట్టుకున్నది. బండ్లవారు ఇతరులు ధాన్యంవదిలిపెట్టి గోదావరిని దాటిమహారాష్ట్రలోకి పారిపోయారు.

నేడు, రేపు

ఉ॥ 10-30 కు

ప్రత్యేక ఆటలు:

శ్రీ శారదా వారి

పల్నాటియుద్ధం

సరి కొత్త కావ్యం

తా: ఎ. నాగేశ్వరరావు, పద్మలక్ష్మి, కీ॥ శే॥ కన్నాంబ, డాక్టర్ సుబ్బారావు, లింగమూర్తి.

దర్శకత్వం: ప్రసాద్.

అంజలి — సికింద్రాబాద్

రాహత్ మహల్ — ముషీరాబాద్

6వ సంయుక్త వారం

రామానంద్ సాగర్ వారి:

ఆర్జూ

(ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత, దర్శకుడు: రామానందసాగర్

సంగీతం: శంకర్ జైకిషన్

తా: రాజేందర్‌కుమార్, పద్మిని, ఫిరోజ్‌ఖాన్, నజీమా, నజీర్ హుసేన్, ధుమల్, నానాపాల్సీకర్, మాలిక.

జమ్‌ఖుద్ - హైదరాబాద్ | ఆషా - కాలిబండ | మినర్వా - సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ప్రభావ చిత్రం ప్రారంభం: 2-30, 6-00, 9-30

మరియు స్టేట్ - బోరంగాబాద్ | లక్ష్మి - గుల్బర్గా

-కపూర్‌చంద్ అండ్ బదర్స్ రిలీజ్

7వ వారం

జయభేరి పిక్చర్స్ వారి

ప్రచండ భైరవి

సంగీతం: పెండ్యాల

తా: కాంతారావు, రాజనాల, బాలయ్య, నాగయ్య, రాజసులోచన, వాసంతి.

రాహత్ మహల్ — ముషీరాబాద్

ఆటలు: 6-00, 9-30

-ఉషా ఫిల్మ్స్ రిలీజ్

నేటి రాత్రి

అన్నపూర్ణా పిక్చర్స్:

వెలుగు నీడలు

తా: నాగేశ్వరరావు, సావిత్రి, రంగారావు, జగ్గయ్య, రేలంగి, గిరిజ.

నిర్మాత: డి. మధుసూదనరావు (బి. ఎ.)

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు

సంగీతం: పెండ్యాల

కమల్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30



ప్రభాత్ — హైదరాబాద్ | మనోహర్ — సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు మార్కండేయ — వరంగల్ | శ్రీకృష్ణ మహాల్ — నాగార్జునసాగర్

20 వ మహత్తర వారం

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్:

మనుషులు మమతలు (A)

నిర్మాత: ఎ. వి. సుబ్బారావు | దర్శకత్వం: ప్రత్యగాత్మ

రీగల్ - హైదరాబాద్

ఆటలు: 6-30, 9-30

మత్తు మందు ప్రభావం తెలిపే యంత్రం

న్యూఢిల్లీ, నవం 30

శస్త్రచికిత్సకోసం రోగికి ఇచ్చే మత్తుమందుయొక్క ప్రభావం ఎలా వుందో ఎప్పటికప్పుడు తెలియజేసే ఒకకొత్త ఎలెక్ట్రానికుయంత్రాన్ని సోవియట్ ఇంజనీరు బార్జిస్మిర్నోవు రూపొందించారు. దాన్ని రూపొందించడంలో మాస్కో వైద్యసంస్థ అధిపతి, ప్రఖ్యాత శాస్త్రజ్ఞులు అయిన ఆచార్య విజాక్ జాలోవు సహకరించారు-మత్తులోవున్న రోగి మెదడులోని జీవవిద్యుత్ ప్రవాహాలను అది ఎప్పటికప్పుడు ఒక గ్రాఫులో నమోదు చేసి చూపుతూ వుంటుంది.

శస్త్రచికిత్స జరిగేటప్పుడు రోగికి బాధ తెలియకుండా చేసేటందుకు రకరకాల మత్తు మందులు వాడబడుతున్నాయి-గత శతాబ్దం మధ్యభాగంలో ఈథర్ ఉపయోగింపబడేది-తరువాత క్లోరోఫారం. నైట్రోప్రూసేను మొదలైన మత్తు మందులు వచ్చాయి. కాని, వీటన్నిటివల్లకూడా చెడు పరిణామాలు సంభవించుతున్నాయి-ఈ చెడు పరిణామాలను తగ్గించేటందుకు శాస్త్రజ్ఞులు ప్రయత్నిస్తున్నారు-ఆ ఉద్దేశంతోనే క్యూరేర్ అనే విషపదార్థాన్ని నైట్రోప్రూసేన్‌కు జతచేసి వాడుతున్నారు-ఈక్యూరేర్ అనేది దక్షిణ అమెరికాలో ఎర్రిండియను వేటకాళ్లుబాణాలములుకులకుపూస్తారు-అది రక్తంలోకిప్రవేశించగానే కండరాలు, పూపిరితిత్తులు పూర్తిగా సడలింపబడతాయి కొద్ది నిమిషాలలో ఆప్రాణిచనిపోతుంది-అయితే యీ విషాన్ని చాలా తక్కువ మోతాదుల్లో ఉపయోగిస్తే ప్రాణ హాని లేకుండా మత్తు కలిగిస్తుంది-అందుకోసమే దాన్ని నైట్రోప్రూసేనుతో కలుపుతున్నారు-

ఏదేమైనా యీమత్తుమందులు మోతాదు ఎక్కువైతే ప్రమాదం-అలాంటప్పుడు మత్తులో వున్న రోగి పరిస్థితి ఎలావుందో గుండె, పూపిరితిత్తులు ఎలా పని చేస్తున్నాయో రక్తపుపోటు ఎంత వుందో మొదలైన విషయాలు ఎప్పటికప్పుడు వైద్యునికి తెలుస్తూవుంటే అవసరమైన జాగ్రత్తలుతీసుకొగల్గుతాడు-జార్జిస్మిర్నోవు అనార్య జోరోవులు రూపొందించిన కొత్త ఎలెక్ట్రానికు సాధనం అందుకు చాలా తోడ్పడుతుంది:హృదయకోశంపైన రక్తనాళాలపైన జరిగిన పెద్ద శస్త్ర చికిత్సలలో కొన్నిటిలో ఇది ఉపయోగింపబడింది-ఫలితాలు బాగున్నాయి-త్వరలోనే యీ సాధనం ఎక్కువ వైద్యశాలలకు సప్లయి చేయబడుతుంది-

రష్యన్‌భాషలోకి మహాభారతానువాదం

మాస్కో, నవం 30

74 సంవత్సరాల వయస్సుగల సోవియటు డా॥ బోరిస్ స్మిర్నోవ్ సంస్కృతమహాభారతంలో 50 వేల శ్లోకాలను,టీకాతాత్పర్య వ్యాఖ్యాన సహితంగా రష్యన్‌భాషలోకి అనువదించారు. తమ 27 వ ఏట,1918లో దేశం అంతర్యుద్ధ జ్వాలల్లో చిక్కుకునివున్న రోజులలో యుక్రెయిన్ ముఖ్యపట్టణమైన కీవ్ నగరంలో ఆయన ఈ అనువాదాన్ని ఆరంభించారు.అందుకోసం ఆయన సంస్కృతం నేర్చుకున్నారు. అనేక గ్రంథాలను, నిఘంటువులను, భారతీయ జానపద కథలపుస్తకాలను అధ్యయనం చేశారు.

ఇంతపెద్ద గ్రంథము అనువాదాన్ని చేపట్టినా కూడా బోరిస్ స్మిర్నోవ్ తమ వైద్యవృత్తినిఆశ్రద్ధ చేయలేదు. ఆయన ఒక ప్రఖ్యాత శస్త్రవైద్యులు. తుర్కుమేనియా విజ్ఞానశాస్త్ర పరిషత్తు సభ్యులు.నాడీ శాస్త్రంపై అనేక గ్రంథాలను రచించారు- అవన్నీ చాలా పేరు పొందిన గ్రంథాలు.

చాలా సంవత్సరాలు కష్టించి పూర్తి చేసిన ఆ అనువాదాన్ని డాక్టర్ బోరిస్ స్మిర్నోవ్ భారత-సోవియట్ దేశాల ప్రజల సోదరమైత్రికి అంకితం చేశారు. తుర్కుమేనియా ముఖ్య పట్టణమైన ఆష్కాబాద్‌లో ఒక చిన్నఇంట్లో ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నా రాయన. ఆ విధికి, ప్రఖ్యాత రష్యను కవివాసిలిఝుకోవిస్కీ పేరు పెట్టబడింది. ఆ కవి ఆ వీధిలోనే నివసించేవారు, ప్రతిరోజూ డాక్టరు స్మిర్నోవ్‌కు, ఆయన అభిమానుల నుండి అనేక ఉత్తరాలు వస్తూవుంటాయి.

ఆ చార్య బోరిసుస్మిర్నోవ్, మహాభారత అనువాదాన్ని గురించి, సోవియట్ యూనియనులో భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ ఇలా ప్రశంసించారు. ప్రజ్ఞావంతులు ఎల్లప్పుడూ చేతినిండా పని వుం డే యీ శస్త్ర వైద్యులకు సంస్కృతభాషను అభ్యసించడానికీ, ప్రాచీన భారతీయ ఇతిహాసమైన "మహాభారత" గ్రంథాన్ని రష్యను ప్రజలకోసం అనువదించడానికితీరిక ఎలా లభించిందో చాలా ఆశ్చర్యముగా వుంది.

...."వీరు ఒక్క మహాభారతాన్ని మాత్రమే అనువదించలేదు. అన్నిటికంటే జీవితానికి కావలసిన విషయాన్ని మాకు అందిచ్చారు"అని కీవ్ నగరంలో రసాయనశాస్త్ర పండితులైనయూరిరామ్ ప్రశంసించారు."

క్వారంటైన్ నిర్బంధాలు

న్యూఢిల్లీ, నవం 30

ఢిల్లీ నుంచి వచ్చే ప్రయాణికులపై (విమానాల ద్వారా వచ్చేవారుకాక) కలరాకు సంబంధించిన క్వారంటైన్ నిర్బంధాలను హాంగ్‌కాంగ్ ఆరోగ్య శాఖాధికారులు ఉపసంహరించారని, న్యూఢిల్లీలోని కేంద్ర ఆరోగ్యశాఖ డైరెక్టరు జనరలు కార్యాలయానికి సమాచారం అందింది. —

పత్రికా వ్యవహారాల ప్రధాన సలహాదారు

న్యూఢిల్లీ, నవం 30

కేంద్రసమాచార, రేడియోమంత్రిత్వశాఖలో ప్రత్యేక విధులు నిర్వహించే ఉద్యోగిగా పనిచేస్తున్న శ్రీ కె. ఎన్. కామ్‌జాయ్ భారత ప్రభుత్వానికి పత్రికా వ్యవహారాల ప్రధాన సలహాదారుగా యీవారం పదవీ స్వీకారము చేశారు.

ఆయన ప్రస్తుత విధులకుతోడు ఈ కొత్త పదవిని కూడా నిర్వహిస్తారు.

సింగరేణి బొగ్గుగనులలో యంత్రాల పాటవం

రాష్ట్రశాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

హైదరాబాదు, నవంబరు 30

ప్రభుత్వ యాజమాన్యానడుస్తున్న కొత్తగూడెం బొగ్గుగనులలో యంత్రసహాయముతో బొగ్గు తవ్వబడుతున్నదని. మరొక గనిలో యంత్రాల వినియోగానికి తగిన యేర్పాట్లు కొంతవరకు జరిగాయని వేదు రాష్ట్రశాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

ఇందుకవసరమైన యంత్రసామగ్రిని 111.07 లక్షల రూపాయలు వెచ్చించి అమెరికాలోనూ ఇంగ్లండులోనూ కొన్నామని, అనుబంధ యంత్రపరికరాలు ఇంకా అందక పోవడముచేత 16.88 లక్షల రూపాయలు విలువగల యంత్ర సామగ్రి గోదాములలో ఉన్నదనీ ముఖ్యమంత్రి వివరించారు.

మూడవ ప్రణాళికాకాలంలో కార్మికుల గృహవసతి కల్పనకు మొత్తం 88.84 లక్షల రూపాయలు ఖర్చుచేయబడిందని, ఇందులో 8.15 లక్షలరూపాయలను బొగ్గుగనుల సంక్షేమనిధి ఇచ్చినదనీ కూడా శ్రీ బ్రహ్మానంద రెడ్డి వివరించారు.

రామగుండంలోని గోదావరి గని వద్ద పర్పరచ దలచిన 17-18 మెగావాట్ల థర్మల్ పవరుస్టేషను నిర్మాణపురోగతిని వివరిస్తూ ముఖ్యమంత్రి, పనో కొన్ని నిర్మాణకార్యాలు జరుగుతున్నాయని. రష్యానుండి యంత్రసామగ్రినవస్తున్నదని, వీటి పర్యాటక్ష రలో ప్రారంభించబడుతుందనీ అన్నారు.

మొదటి యంత్రం 1966 జూలైలో పనిచేయటం ప్రారంభిస్తుందనీ 1966 సంవత్సరాంతానికి పనిపూర్తిగా అయిపోతుందని కూడా వీరు చెప్పారు.

చేనేత పరిశ్రమకు ప్రభుత్వ సబ్సిడీ

చేనేత పరిశ్రమకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పథకానికి మారు మరొకపథకం ప్రవేశపెట్టే విషయాన్ని ప్రభుత్వము ఆలోచిస్తున్నదని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి శాసన సభలో వెల్లడించారు.

రిబేటు పద్ధతి, ఆదినికి పనులకు వినియోగమవుతున్నదని ప్రశ్నవేసిన సభ్యులు అన్నారు.

జగ్గయ్యపేటలో సిమెంటు కర్మాగారం

కృష్ణాజిల్లాలోని జగ్గయ్యపేటలో సిమెంట్ కర్మాగారాన్ని ఏర్పరుచుటకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రగనుల కార్పొరేషన్‌కు అనుమతి నిచ్చిందని, కాని ఇంకా లైసెన్సు మాత్రం ఇవ్వలేదని నేడు శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి చెప్పారు,

నిర్మించదలచిన కర్మాగారంలోనుకు 600 టన్నుల సిమెంటును ఉత్పత్తి చేయగలదని మంత్రి చెప్పారు.

దాని స్థాపనకు అవసరమైన విదేశ సహాయ ఒప్పందం, స్థల నిర్ణయం, విద్యుత్సరఫరా ఏర్పాట్లు అన్నీ పూర్తయినాయి.

స్థలనిర్ణయాన్ని ప్రతిపక్షాలు తీవ్రముగా విమర్శించాయి. నిపుణులు పరిశీలనలతర్వాతనే స్థలనిర్ణయంజరిగినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. నిర్ణయ సొష్ఠవాన్ని తెలుసుకొనుటకు ప్రతిపక్షాల వారు ఆర్థిక మంత్రిని కలుసుకుని చర్చించవచ్చు కూడా ముఖ్యమంత్రి సూచించారు.

--డి-

జోధపూర్‌లోని వైమానికశిక్షణకళాశాల

హైద్రాబాద్‌కు మార్చాలని చాలాకాలంక్రితమే నిర్ణయమైనట్లు శ్రీ చ్యవన్

న్యూఢిల్లీ, నవం 30

విమానదళశిక్షణకళాశాలను జోధపూర్ నుండి హైదరాబాద్‌కు మార్చడంవల్ల జోధపూర్ రక్షణాధికారులపట్ల నిర్లక్ష్యమేమీ జరుగుతున్నట్లు కాదని నేడురాజ్యసభలో రక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ తెలిపారు.

పాకిస్తాన్ విమానాలు జోధపూర్ మీద బాంబులు వేయకముందుపేరాలాకాలం క్రితం ఈ విమాన శిక్షణ కళాశాలను హైదరాబాద్‌కు మార్చాలని నిర్ణయించబడినట్లు శ్రీ చ్యవన్ తెలిపారు. 1966 ఆగస్టుబాటికి జోధపూర్‌లోని శాలేజిని హైదరాబాద్‌కు మారుస్తారు. హైదరాబాద్‌లో వైమానిక పరిపత్తు ఏర్పాటుదేని అందులో ఈ శాలేజిని సంలీనంచేస్తారు. ఈకొత్త వ్యవస్థ పూర్తిగా 1968 - 69 నుండి పని ప్రారంభిస్తుంది. ఇందుకయి 12 కోట్లు వ్యయమౌతుందని శ్రీ చ్యవన్ నేడు వివరించారు.

డిసెంబరులో ప్రధానితో నాగా విద్రోహుల భేటీ

న్యూఢిల్లీ, నవం 30

ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఈ దినం రాజ్యసభలో ఒక ప్రకటన చేస్తూ రహస్య నాగ ప్రతినిధులు కొందరు డిసెంబరు నెలలో తమను కలుసనున్నారని, వీరు తమ ప్రభుత్వ వ్యతిరేక చర్యలను పూర్తిగా మానివేయ వచ్చునని ప్రభుత్వము భావిస్తున్నదని తెలిపారు.

అంతేకాక ప్రభుత్వమునకు వ్యతిరేకముగా నుండు వారు చాలా కొద్దిమందే ఉన్నారని మిగతా వారందరూ శాంతిని కోరుతున్నారని కూడా ఆయన వెల్లడి చేశారు.

నాగాల ప్రభుత్వ విద్రోహ చర్యలకు శాంతి భంగం వారి కృషికి ప్రభుత్వమెట్లు సమాధానంకురుర్చగలిగిందని శ్రీ వి. యం. కార్డియా ప్రశ్నించగా ఇది సున్నితమైన సమస్యేనని దీనిని పరిష్కరించుటకు చాలా ఓపికతో కృషి చేయవలసి వచ్చిందనీ, కొన్ని ఇబ్బందులు కలిగాయి కాని చాలా జాగ్రత్తగా వాటిని ఎదుర్కొవాల్సి వచ్చిందనీ ప్రధాని సమాధానమిచ్చారు.

నాగాలు ప్రభుత్వ విద్రోహ చర్యలు పూర్తిగా మానివేగాని వారిని కలుసుకోనని అన్నారా అని ప్రధానిని శ్రీ డి. తెంగారి అడుగగా, అలాంటి వరకులేమీ లేవనీ, కాని వారు విద్రోహ చర్యలు మానివేయుదురని ఆశిస్తున్నానని ప్రధాని సమాధానమిచ్చారు.

ప్రస్తుతం లండన్‌లో ఉన్న ఫిజో ప్రధానిని కలిసేందుకు వస్తున్నారా అని ప్రశ్నించగా శ్రీ శాస్త్రి అవిషమైన తన కేమీ సమాచారం అందలేదని అన్నారు.

విదేశాంగ శాఖా మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ శ్రీ నీహారాం జైపూరియా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ రహస్య నాగాలు బర్మా, సిలోన్ మున్నగు పొరుగు రాజ్యాలలో ఎక్కడైనా ఫిజోను కలిసి సంప్రదించాలన్న అభిప్రాయాన్ని తెలిబుచ్చారు కాని భారత ప్రభుత్వం ఈ కోరికను ఆమోదించలేదని అన్నారు-కాని ఫిజో ఇండియాలో ఎక్కడైనను వారిని కలుసుకోదలచిన ఆతను ఇండియాకు వచ్చుటకు ప్రభుత్వము తగు అనుకూల పరిస్థితినికల్పిస్తుందని అన్నామని శ్రీ స్వరణ్‌సింగు తెలిపారు-

×+

1200 మంది చోరబాటుదార్ల వధ

లోకసభలో రక్షణ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవం 30

జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రములోకి దొంగచాటుగా ప్రవేశించిన సాయుధ పాకిస్తానీల్లో 1200 మందిని ఇప్పటికి హతమార్చినట్లు రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నిన్న లోక సభలో తెలిపారు.

యుద్ధవిరమణ విమ్మట కొత్తగా ఒకటి రెండు గుంపుల చోరబాటుదార్లు కనిపించినట్లు కూడా ఆయనచెప్పారు.

చెక్ సహాయంతో పబ్లిక్ రంగంలో మరో పరిశ్రమ

న్యూఢిల్లీ, నవం 30

ప్రభుత్వరంగంలో ప్లేటు మరియు ఎరువు యంత్రాలకు సంబంధించిన విడిభాగాల ప్రాథమికపు ఏర్పరచుటకు ఇండియా- చెకోస్లవేకియా ఒక ఒప్పందాన్ని చేసుకొన్నాయి. ఈ పరిశ్రమకు రు. 14 కోట్లతో ఏర్పరచ బడుతుంది.

నెహ్రూ భవనానికి ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, నవం 30

రు. 40 లక్షలతో బాలల బుక్ ట్రస్టు వారు నిర్మించిన నెహ్రూ భవనాన్ని బాలలకు నవ ప్రపంచ స్వరూపాన్ని అందించడానికై రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు అంకితం చేశారు.

—....

నూనెగింజలు, కొబ్బరి వ్యవహారాల కమిటీల రద్దు

న్యూఢిల్లీ, నవం 30

1965 డిసెంబర్ మొదటి తేదీనుండి భారత కొబ్బరి వ్యవహారాల కమిటీ, భారత నూనెగింజల కేంద్ర కమిటీల రద్దు చేయడాన్ని నేడు లోకసభఆమోదించింది. వేరేరు చట్టాల క్రింద ఈ కమిటీలు 1948 మరియు 1944 లో ఏర్పరచబడినవి.

విశ్వవిద్యాలయాల సవరణ బిల్లును ఆమోదించవద్దని గవర్నర్‌కు తెన్నేటి లేఖ

హైదరాబాదు, నవం 30

వివాదాస్పదమైన మూడు విశ్వవిద్యాలయాల సవరణబిల్లులను ఆమోదించకుండా ఆపి ఉంచడమో లేక రాష్ట్రపతి పరిశీలనకుపంపడమో చేయవలసినదిగా రాష్ట్రశాసనసభలోని నేషనల్ డెమొక్రాట్స్ నాయకుడు తెన్నేటి విశ్వనాథం రాష్ట్ర గవర్నరును కోరారు.

శ్రీవిశ్వనాథం గవర్నర్‌కు వ్రాసిన లేఖలో ఈ బిల్లులు విశ్వవిద్యాలయాలకు స్వయం పాలనా ప్రతిపత్తిని లేకుండాచేసి వానిని ప్రభుత్వ శాఖల స్థాయికి మారుస్తాయని, ఈ విధముగా విశ్వవిద్యాలయ రంగములో అభివృద్ధి స్వేచ్ఛగా ఆలోచించడం తగ్గిపోతుందని, ఈ విశ్వవిద్యాలయాలు ప్రతిపక్షాలు ప్రజలుఅంతర్ విశ్వవిద్యాలయ బోర్డు స్థాయీ సంఘం ఈ బిల్లులను విమర్శించాయని తెలిపారు.

22 వ సంయుక్త వారం



ఆటలు: 2-00, 6-00, 9-45.
మువీస్ (ప్రైవేట్ లిమిటెడ్) లిమిటెడ్.

3-12-65 శుక్రవారం
మ॥ 12-30కు విడుదల

గగుర్పాటుకొల్పే సాహసకృత్యములతోనిండిన వినోదాత్మక గాథా చిత్రం

ప్రైడ్ ఆఫ్ ఆసియా ఫిల్మ్స్:

"సాత్ సముందర్ పార్"

తా॥ దారాసింగ్, అమిత, గోవిందర్, కామ్‌కుమార్, కమల్ మెహర, ఉల్లాస్.

దర్శకత్వం: మహమ్మద్ హుసేన్ సంగీతం: చిత్రగుప్త

రాయల్ ప్రకాశ్
హైదరాబాద్ హైదరాబాద్
శుక్ర, శని, ఆది 4 ఆటలు:
మ॥ 12-30, 3-30, 6-30, 9-30

హబీబ్ గుల్జార్
నాందేడ్ పూరంగాబాద్
శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

జయం మనదే

గౌరవనీయు ప్రధానమంత్రి
శ్రీ లాల్‌బహద్దూర్‌శాస్త్రిగారి
సమక్షంలో

ఎన్. టి. రామారావు సమర్పించు

దేశరక్షణనిధికై

తెలుగు సినీకళాకారుల వినోదప్రదర్శనలు

నిజామ్ కళాశాల (హైద్రాబాద్) ఆవరణలో

11-12-1965 రాత్రి 7 గం॥ లకు

ప్రవేశరుసుములు

రూ. 100/- 50/- 25/- 10/- 5/-

టిక్కెట్లు యీ రిగువచోట్ల అమ్మబడును

1. రాయల్ టాకీస్, 2. ప్రభాత్ టాకీస్, 3. కమల్ టాకీస్, 4. ప్రిన్సటాకీస్, 5. నౌరంగ్, 6. దీపక్ మహల్, 7. ప్యారడైజ్, 8. నట్‌రాజ్, 9. రవాన్ మహల్, 10. రీగల్ టాకీస్, 11. తాజ్ మహల్ టాకీస్, 12. విజయలక్ష్మి టాకీస్, 13 తాజ్‌మహల్ హోటల్, 14. బృందావన్, 15. నిజామైసూర్ కేఫ్, 16. రవీంద్ర, 17. శాంతి భవన్, 18. బసంత్ హోటల్, 19. అంబా భవన్, 20. అజంతా కూల్‌డ్రింక్స్, 21. స్వరాజ్ హోటల్.

స్థలవివరాలు:
మెసర్స్: ఉషా ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్
సికింద్రాబాద్

3-12-65 శుక్రవారం మ॥ 2-30కు
గొప్ప విడుదల

గాఢభక్తి భావంతో ఉద్వేగకర సంగీతంతో ప్రకృతి సౌందర్య పులకాంకితంగా తయారైన అనుపమాన పౌరాణిక చిత్రం.

శ్రీ వెంకటేశ్వర ఫిల్మ్స్:

శ్రీసింహాచల క్షేత్ర మహిమ
(తెలుగు)
(వరాహ నరసింహస్వామి మాహాత్మ్యం)

తా॥ కాంతారావు, రేలంగి, చలం, రాజనాల, నాగయ్య, కృష్ణకుమారి, గిరిజ, జి. వి. సరోజ, వాణిశ్రీ.

దర్శకత్వం: బి. వి. ప్రసాద్ సంగీతం: టి. వి. రాజు

కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు లక్ష్మి-వరంగల్ ప్రభాత్-నిజామాబాద్
—ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

3-12-65 శుక్రవారం మ॥ 12-15 విడుదల

ఎంతోకాలంనుండి ఎదురుచూస్తున్న చిత్రం త్వరలో విడుదల

ఉత్తమ చిత్రాస్:

* దోదిల్ *

నిర్మాణం: ఎన్. సి. సిప్పి దర్శకత్వం: హృషీకేశ్ ముఖర్జీ సంగీతం: హేమంత్‌కుమార్

తా॥ రాజశ్రీ, విశ్వజిత్, ప్రాణ్, మెహమూద్, ముంతాజ్.

ప్యాలెస్ (థియేటర్-మ్యాగ్నిఫిషెంట్) హైదరాబాద్
అంజలి (థియేటర్ డీలక్స్) సికింద్రాబాద్
ప్రతిరోజు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30.

మరియు తీరందాజ్-గుల్బర్గా విక్టర్ ప్యాలెస్-నిజామాబాద్ నాజ్-పర్భని

సదవకాశం

అన్ని మోడల్స్ మోటార్‌కార్లు, మోటార్‌సైకిళ్లు మొదలగునవి అమ్మదలచిన లేక కొనదలచినయెడల వ్యక్తిగతంగా సంప్రదించండి లేక ఫోన్ చేయండి. నెం. 43886.

బోయగూడా-వద్ద, ... నం. 3, హైదరాబాద్-24

గొప్ప ఫుట్‌బాల్ మ్యాచ్

రష్యన్ నేషనల్ టీమ్ Vs ఆంధ్రప్రదేశ్ స్టేట్ XI

ఫతేమైదాన్ స్టేడియం 2.12.65 సా॥ 4.0 గం.

ప్రవేశరుసుము:
వెస్టరన్ గ్యాలరీ: రు. 5 (కుర్చీ) రు. 2 (స్టాండింగ్)
ఈస్టరన్ గ్యాలరీ: రు. 1-50 (స్టాండింగ్)
ఫతేమైదాన్ ఉ॥ 10-00 నుండి అడ్వాన్సు బుకింగ్

టెండర్ నోటీసు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (డబ్లింగ్) డోర్నకల్, విడిగా పర్సంటేజీ నీద్దు టెండర్లు 24-12-65 మధ్యాహ్నం 15-00 గం. వరకు అందునట్లు కోరుచున్నారు.

వరుస సంఖ్య	పని యొక్క వివరం	యూనిట్ల సంఖ్య	అంచనా విలువ రు.	పాల్గొంది దెల్లించవలసిన డిపాజిట్ సెక్యూరిటీ డిపాజిట్ రు.	ధరావతు పైకం రు.	మొత్తం పైకం రు.
1.	రాయనపాడులో టైప్ I క్వార్టర్స్ నిర్మాణం.	12	69,600/-	348/-	1,392/-	1,740/-
2.	ఖమ్మంలో టైప్ I క్వార్టర్స్ నిర్మాణం.	12	69,600/-	348/-	1,392/-	1,740/-

డోర్నకల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంనుండి 14-12-65 తరువాత లభించే నిర్ణీత ఫారములు ప్రతికి రు. 2/- (వాపసు యివ్వబడనట్టివి) చెల్లించిపొంది టెండర్లు పంపవలెను.

నేటి రాత్రి నేటి రాత్రి

దేశభక్తి ప్రబోధించేగాథ

ఫిల్మాలయా సమర్పించు రోనో ఫిల్మ్స్:

తూహి మేరి జిందగి

తా॥ కొత్తనటులు: దేబ్‌ముఖర్జి, నివేదిత, సలోమి, దర్శన్, లతానిస్సా, అమర్, జాగిర్దార్,

నిర్మాత: ఎస్. ముఖర్జి
రచన, సంగీతం, దర్శకత్వం: రోనోముఖర్జి

అశోక్ హైదరాబాద్
ప్యారడైజ్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30
—మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్

Edited printed and published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd Hyderabad A. P.